THE ANDHRA PATRIKA, MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0 లు, ప్యాకింగ్‌పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1

ఆంధ్రపత్రిక

3/8/2011

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త శ్రీ శాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd No M, 1118 సంపుటం 38. సంచిక 78 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO మంగళవారం 19-6-1951 వెల 1 అణా,

రాజీ ముదరకపోతే అబదాన్ నుండి నూనె ఎగుమతులపై నిషేధం

ప్రజాబాహుళ్యంలో ధైర్యం, ఆత్మవిశ్వాసం కల్గించడమే ప్రజాపార్టీ ప్రధాన కర్తవ్యం

పాట్నాసభను ముగిస్తూ ఆచార్య కృపలానీ ఉద్ఘాటన

పాట్నా, జూన్ 17. కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ సంస్థాపక సభ నేడు సమాప్తమైనది

బీహారులో ఆహారపదార్థసహాయనిధిని ప్రజాపార్టీవారు ఏర్పాటు చేయవలెనను తీర్మానము ఆమోదింపబడింది. ఈ కొత్తపార్టీయొక్క కార్యక్రమము ఏకగ్రీవంగా ఆమోదింపబడెను సభను ముగించుచు ఆచార్యకృపలానీగారు ఉపన్యసించారు

"స్వలాభానికి నేను ఆశించేది ఏమీ లేదు. నాకు క్లాకుమార్కెటులో కొనుక్కొనవలసిన అగత్యంలేదు నేను ఏ అధికారికిన్నీ లంచములు యివ్వవలసిన అగత్యం లేదు ఇప్పుడున్న ధరలు రెండింతలు అయినప్పటికీ, నేను ప్రతికగలను. భగవంతుడు చాలినంత నాకు యిచ్చాడు. నేను నా భార్య మాకు కావలసిన నూలు మేము పడికి మా వస్త్రములను మేము తయారుచేసికోగలము. నేను ఆందోళన చేసేది నాకోసం కాదు. ప్రజల క్షేమలాభంకోసం ఇండియా పార్లమెంటులో నేను అనేక పర్యాయములు ఆశ్రమములను గూర్చి మొఱపెట్టియున్నాను. నేను బాహాళ్యంగా అందరినీ నిందిస్తున్నానని నన్ను మందలించారు కాని మహావీరత్యాగిగారు అక్రమంగా ప్రవర్తించిన ఒక అధికారి పేరును ఉదాహరిస్తే మిగిలిన మంత్రులందరూ ఆయనమీద విరుచుకొనిపడ్డారు. ఆఫీసరుపేరు యెందుకు వెల్లడించినానని కోపగించిరి. కాంగ్రెసు ప్రెసిడెంటుతో నాకు ఏ విధమైన కలహమున్నూ లేదు నేను పోరాడేది ప్రజలకోసం. పోరాక పార్టీని ఏర్పాటు చేయవలసినదిగా ప్రజలు నన్ను ప్రోద్బలం చేశారు. కొత్త పార్టీని ఏర్పాటు చేయడానికి తగినంత శరీరదార్ఢ్యం కూడా నాకులేదు కాబట్టి మీరుఅధ్యక్షులు కలిసి పనిచేస్తేతప్ప నేను మీతో ఉండను కాని నేను కాంగ్రెసులో మాత్రము తిరిగి ఎన్నటికీ చేరను నేను ఎక్కడైనా విశ్రాంతిగా కాలం గడుపుతాను. ఇతర సంస్థలలో జరుగుతున్న వక్రమలన్నీ మన పార్టీలో నేను జరుగనివ్వను నేను నిష్కర్షగా పనిచేయిస్తాను బాధలు మీరు పడకపోతే, రాజకీయ రంగంలో నాకు నేనే స్వస్తి చెప్పుకుంటాను ఇదివరకు కాంగ్రెసు అధ్యక్ష పదవికి రాజీనామా యిచ్చాను. దేశానికి నా సాయకత్వం కావాలంటే నాయకత్వం వహిస్తాను కొత్త పార్టీని ఏర్పాటు చేసింది నేనుకాదు ప్రజలే కొత్త పార్టీని ఏర్పాటుచేసింది నేను శిరసావహించిన కార్యభారం చాలా ఎక్కువైనదే ఇదంతా నాకు అక్కరలేదని నిశ్చింతగా కూర్చోవచ్చు. కాని నేను ప్రజలకు కొన్ని ఆశలు కల్పించాను కాబట్టి మీరందరూ నాతో కలిసివస్తే నేతప్ప యీ కార్యభారం నేనొక్కణ్ణే నిర్వహిస్తాను. నేను కోరేది ఎన్నికలలో విజయంకాదు నా సహచరులలో ఒక్కడుకూడా ఎన్నికలలో గెల్వకపోయినప్పటికీ నేను చింతించను. ప్రజలలో స్థైర్య విశ్వాసాలు కల్పించాలి అదే నేను కోరేది శాసనసభలలో పథ్యత్వస్థానాలు నాకు అక్కరలేదు. వాటితో నాకుపనిలేదు. ప్రజలలో స్థైర్యంలేనప్పుడు ఒక్కచిన్నవ్యక్తి ప్రజలను వీరులుగా చేసి స్వరాజ్యానికి దారిచూపించాడు. అదేవిధంగా ప్రజలలో ఆత్మస్థైర్యంనేను పురిగొల్పగల్గితే చాలును నేను కాంగ్రెసు అధ్యక్షుపదవికి రాజీనామానిచ్చినతర్వాత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో మెంబరుగా నుండవలెనని నా భార్యయైన సుచేతాదేవిని రాజేంద్రప్రసాద్ గారు కోరిరి ఆమె మహాత్మునివద్దకు వెళ్ళి సలహాఅడిగింది. ఆమెను వర్కింగ్ కమిటీలో చేరవలెనని మహాత్ముడు సలహాయిచ్చాడు. నాథర్త కృపలానీగారిని కూడా వర్కింగ్ కమిటీలో చేరవలసినదిగా సలహా ఇవ్వరాదా? అని ఆమె మహాత్ముని అడిగింది ఆచార్య కృపలానీగారిని మరొకపనికి నేను ఉద్దేశించితిని మహాత్ముడామెతో అన్నాడు ఇదంతాజరిగి 4 సంవత్సరాలైంది. ఆ కార్యభారమును నేనిప్పుడు వహిస్తున్నాను

సత్యాగ్రహము చేయగల్గితే క్లాకుమార్కెటు వ్యాపారాన్ని నిర్మూలించగలం భగవంతుని సహాయంతో అపని నేను నిర్వర్తించగలనని నమ్మియున్నాను.

రాత్రి 10 గంటలకు వందేమాతర సంకీర్తనతో భారతమాతకీజై, మహాత్మాగాంధీకీజై అను కేకలతో సభముగిసెను

నేటితో కిసాన్‌మజ్దూర్ ప్రజాపార్టీఆవేదికొత్తిగా అవతరించింది ఇట్టి కొత్తపార్టీని ఏర్పాటుచేయడం అవసరం అనే తీర్మానము నుటి. ప్రకాశంగారు సభలో ప్రతిపాదించారు ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ప్రకాశంగారు యిలా అన్నారు పాలకు వేయికోట్ల రూపాయలు ఖర్చుచేసి ధాన్యము దిగుమతి చేస్తేకూడా దేశంలో ధాన్యం కరవుగానేఉంది కాపన సభ్యులను మంత్రులు ద్రవ్యాశలతో వశపర్చుకుంటున్నారు కాంగ్రెసు అధిష్ఠానవర్గము కూడా నా నా అపభ్రంశంగా భ్రష్టంగా ఉంది ఈ తీర్మానాన్ని డా॥ బి కి హోసు గారు బలపరచిరి.

తెన్నేటి విశ్వనాథంగారు ఉపన్యసిస్తూ యిలా అన్నారు, కుత్సిత మార్గముల ననుసరించి అక్రమ చర్యల ననుసరించి కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో నిర్వహిస్తోంది. మంత్రులు తమకు అండగాఉంటే కొన్ని వర్గముల వారిని పోగుచేసికుని తమ అధిక సంఖ్యాక పక్షబలంతో ఎవరినీ సోరెత్తనీయకుండా అధికారం చలాయిస్తున్నారు. అధికార పదవులలో ఎవరు ఉండాలనేది ప్రశ్న కాదు. మన మటువంటి ప్రభుత్వ ధర్మములను ప్రతిష్ఠించి అవంతర పురుషాంతరముల వారికి ఒప్ప జెప్పుతున్నాము? ఆనేది ముఖ్య సమస్య ప్రజాశ్రేయరాజ్యం ప్రతిష్ఠించాలి అని మనం సంకల్పించాము ఈ భ్రష్ట ప్రభుత్వ విధానము నుతొలగించుటకు మన మందరము ఏకీభవించి పనిచేయాలి

సుచేతా కృపలానీగారు తీర్మానమును బలపరుస్తూ యిలా ఉపన్యసించారు మన రక్తమును కాంగ్రెసుకై ధారపోసి దానిని వృద్ధిలోనికి తెచ్చాము అటువంటి కాంగ్రెసును నేడు మనము విడిచిపెట్టడం మనకు సంతోషకరంకాదు. మనము సాంఘిక ఆర్థిక విమోచనకోసం కృషిచేశాం కాని గత 4 ఏండ్లలో అదంతా పట్టి ఎండమావులవలె భ్రమింపజేసింది. ప్రజలు మానవ మాత్రులుగా సైనాజీవింపలేకుండా ఉన్నారు. కాని మనము అంతర్జాతీయ విషయాలను చాలా ప్రగల్భంగా చర్చిస్తున్నాము. కాంగ్రెసు వాదులు కేవలము కీలు బొమ్మలవలె పథలో ఎప్పుడు చేతులు ఎత్తమంటే అప్పుడు ఎత్తవలసిన స్థితిలో ఉన్నారు. మంత్రులు చెప్పేది తప్పయినా ఒప్పయినా దానితో నిమిత్తం లేదు ఈదుస్థితి కంతటికి కాంగ్రెసు సంస్థయన్నువేటి ప్రభుత్వమున్ను బాధ్యత వహింపవలసియున్నది. సుచేతా కృపలానీ యుపన్యాసం అయిన తర్వాత, కొత్తపార్టీ ఆవశ్యకతను గూర్చిన యీ తీర్మానం నోటుకు పెట్టబడి ఏకగ్రీవంగా ఆమోదింపబడెను

సుమారు వేయిమంది ప్రతినిధులును 20వేల మంది ప్రేక్షకులును గల సభలో నేడు కృపలానీగారు ఉపన్యసించిరి. వారి ఉపన్యాసంతో సభముగిసెను

పర్షియా ఆర్థికశాఖ సహాయకార్యదర్శి హెచ్చరిక

టెహరాన్ సంప్రతింపులు ఫలప్రదం కాగలవని పర్షియన్ వర్గాల ఆశాభావం

టెహరాన్, జూన్ 18 నూనెపరిశ్రమ జాతిపరం చేస్తూ పర్షియాప్రభుత్వం చేసిన చట్టాన్ని పరిగణించడానికి ఆంగ్లో-ఇరానియన్ నూనెసంస్థ నిరాకరించినట్లయితే, దక్షిణ పర్షియా నుండి నూనె ఎగుమతి నిషేధింపబడుతుందని ఆర్థికశాఖ ఉపకార్యదర్శి కాజిమ్ హస్సీబీ ఈ రోజున ప్రకటించారు

టెహరాన్‌లో బ్రిటిష్ ప్రతినిధివర్గంతో సంభాషణలు జరుపుతున్న ప్రభుత్వ ప్రతినిధి వర్గంలో హస్సీబి కూడా సభ్యుడు

నిన్నటి సంభాషణల ఫలితం ప్రకటించడానికి ఆయన నిరాకరించారు నిన్న ఇష్టాగోష్ఠి సంభాషణలు జరిగినవని ఆయన చెప్పారు

టెహరాన్ వర్గాల ఆశాభావం

టెహరాన్, జూన్ 17 నూనె అమ్మకాల సొమ్ము చెల్లించవలెనన్న తమ మతుకు సంతృప్తికరమయిన పద్ధతిని ఆంగ్లో ఇరానియన్ కంపెనీ ప్రతినిధులు మంగళవారం నాటికి ప్రతిపాదించగలరనే ఆశాభావాన్ని పర్షియన్ వర్గాలు నేడుబాహాటంగావెల్లడిస్తున్నారు బ్రిటిషు ప్రతినిధుల జవాబు సంతృప్తికరంగా లేకపోతే సంప్రదింపులు సాగించటానికి తాము నిరాకరిస్తామని పర్షియన్లు సూచించారు.

అయితే పశ్చిమవర్గాలు మాత్రం, మార్చి 20 నుంచి నూనెఅమ్మకాల సొమ్ములో ముప్పాతికవరకు చెల్లించాలన్న పర్షియన్ మతుకు ఆంగ్లో ఇరానియన్ కంపెనీసంస్థ కంగా ఒప్పుకోక పోవచ్చునని చెపుతున్నారు.

పర్షియా ఆర్థికమంత్రి అలీవరస్తీ నేడు నూనెకంపెనీ ప్రతినిధులతో ఒకగంట సేపు మాటాడినట్లు సంప్రదింపులు జరిపారు

పర్షియాప్రభుత్వానికి ఏర్పడిన 'డబ్బుకిటకిట' ను గురించి యీ సమావేశంలో చర్చించారనీ, పర్షియాప్రభుత్వానికి తక్షణంకొంత సొమ్మును అందజేసేనిమిత్తం ఒక పద్ధతిని కుదర్చ ప్రయత్నించారనీ అభిజ్ఞవర్గాలవల్ల తెలుస్తున్నది. కంపెనీ వెనకటి రాయితీలకింద పర్షియాకు 40 లక్షల పౌన్లు ఇవ్వవలసి వున్నది.

ఈ సమావేశంలో ఇంకా అనేకవ్యవహార సంబంధమయిన అంశాలు చర్చించబడినవనీ, అబదాన్‌లోని కంపెనీని స్వాధీనంచేసుకునే సమస్యను బ్రిటిష్ ప్రతినిధులు ప్రస్తావించారనీ పర్షియన్ వర్గాలు వెల్లడించారు.

మళ్ళీ సమావేశం మంగళవారంనాడే జరుగుతుంది. అందులో పర్షియామతుకు బ్రిటిష్ ప్రతినిధుల సమాధానం అందవలసివున్నది.

ప్రధానితో బ్రిటిష్ రాయబారి సమావేశం

బ్రిటిష్ రాయబారి సెఫర్డ్ బ్యాధిగ్రస్తుడై వున్న పర్షియన్ ప్రధాని డా॥ మొసాదిక్‌ను కలుసుకున్నారు. ప్రధానిని ఎక్కువాళకలుసుకొన గూడదని వైద్యులు అభ్యంతరపెట్టినప్పటికీ అత్యవసరకారణం వున్నదని చెప్పి బ్రిటిష్ రాయబారి ఆయనను కలుసుకొని ఒక గంటసేపు మాట్లాడారు ప్రధాని సన్నిహిత వర్గాలవారు చాలా విషయాలను గురించి మాట్లాడినట్లు సూచించారేగాని ఏవిషయాలను గురించి మాట్లాడినదీ వివరించలేదు

సెఫర్డ్ పర్షియా ప్రధానిని కలుసుకొనటంలో ముఖ్యోద్దేశ్యం నూనె జాతీయకరణ శాసనం ఆదరణయోగ్యం కాదని ఉద్ఘాటించటమేనని బ్రిటిష్‌వర్గాలు సూచించారు డా॥ మొసాదిక్ బ్రిటిష్‌రాయబారి చెప్పినదంతా విన్నమీదట, తాను చేసిన శాసనాన్ని అనుసరించటానికే పర్షియా నిశ్చయించుకున్నదని జవాబిచ్చారట.

ప్రధాని మొసాదిక్ కడిభుజ మనిపింపబడుతున్న ప్రముఖుడు హుసేన్‌మక్కీ నిన్న అమెరికన్ కౌన్సిల్ కార్యాలయోద్యోగిపై జరిగిన దౌర్జన్యంపై నేడిక్కడ వ్యాఖ్యానిస్తూ ఆ దౌర్జన్యం జరిపినవ్యక్తి తప్పకుండా ఆంగ్లో ఇరానియన్ కంపెనీ ప్రతినిధి అయివుంటాడనీ, అమెరికాలో పర్షియన్లమీద వ్యతిరేకతను కలిగించే నిమిత్తం జరుగుతున్న ప్రయత్నాల్లో ఇది మరొకటనీ అన్నారు

బ్రిటిష్ కంపెనీకి సవాలు

ఆంగ్లో ఇరానియన్ కంపెనీ తన సిబ్బందిని ఖాళీ చేయటానికి ప్రయత్నిస్తున్నదన్న వార్తమీద ఈయన వ్యాఖ్యానిస్తూ బ్రిటన్ పెరాషూట్ దళాలను పంపుతుందన్న వెదిరింపువంటిదే ఇదికూడానని అన్నారు బ్రిటిష్ నిపుణులు జెల్లిపోతే, ఇతరదేశాల నిపుణుల సహాయంతో తాము పరిశ్రమను నిర్వహించగలమని ఆయన ఉద్ఘాటించారు. కంపెనీ సిబ్బందిని ఖాళీచేస్తేయితే బస్సు

(2-వ పేజీ చూడుడు)

నౌకాశాఖలో మరోకొత్త దళాన్ని నిర్మించడానికి ప్రభుత్వసంకల్పం

న్యూఢిల్లీ, జూన్ 17. భారతీయ నౌకాశాఖలో ఇదివరకున్న డిస్ట్రాయర్ దళం, ఫోటిల్లాదళం ఈ రెండింటికీతోడు మందుగనులను ఊడ్చిపారేసే నౌకాదళం కూడా ఒకటి నిర్మించడానికి ప్రభుత్వం సంకల్పించుకుంది. నౌకాశాఖను సర్వాంగ సమన్వితంగా అభివృద్ధి చేసుకొని రావటానికి ప్రభుత్వంవేసిన కార్యక్రమంలో ఇది ఒక ప్రధానమైనభాగం. అని నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది

ఈ కొత్తదళాన్ని కొంకణీ, మద్రాసు, రోహిత్‌ఖండ్, రాజపుటానా అనే నౌకలు నాలుగున్నూ, బొంబాయిరేవులో ప్రస్తుతం మరమ్మతు చేయబడుతున్న మరో రెండు నౌకలున్నూ ఈ ఆరింటితో నిర్మిస్తారు డిస్ట్రాయర్ దళంలో రాజపుట్, రంజిత్, రాణా అనే నౌకలు వున్నాయి, ఈ దళానికి కాప్టెన్ చక్రవర్తి నాయకుడు. ఫ్రైగేడ్ దళంలో యమున, కావేరీ, సట్లెజ్, కృష్ణా అనే నౌకలు వున్నాయి ఈ దళానికి నాయకుడు కాప్టెన్ బి. ఎస్. సోమన్.

బార్నార్ట్ ప్రసంగం

సైగోన్, జూన్ 17 "బలీయమైన నౌకాదళాలు లేనిదే, స్వాతంత్ర్యాన్ని నిలుపుకోవటం సాధ్యంకాదని భారతదేశానికి స్వాతంత్ర్యంవల్ల తెలిసివచ్చింది చరిత్ర నేర్పిన ఈ గుణపాఠాన్ని మనసులో వుంచుకొని ప్రస్తుత భారతప్రభుత్వం తన నౌకాశాఖను సర్వాంగ సమన్వితంగా అభివృద్ధి చేసుకోటానికి నిశ్చయించిందంటే అందులో ఆశ్చర్యపడవలసిందేమీ లేదు" అని భారతీయ నౌకాశాఖాధిపతి రియర్ అడ్మిరల్ బార్నార్ట్ గతరాత్రి యిక్కడ సైగోన్ రేడియోలో ప్రసంగిస్తూ అన్నాడు.

భారతీయ నౌకాదళం ఈ రెండేళ్లలోనూ రెట్టింపు పెరిగిందనీ, నౌకాశాఖలో, వివిధ మతాల వివిధభాషల నావికులూ కనపరిచే ఐక్యమత్యమూ, ఆత్మస్థైర్యమూ మాత్రే తనకు ఎక్కడలేని ఆశ్చర్యమూ ముచ్చటా కలుగుతున్నాయనీ, ఆయన అన్నాడు భారతీయ నావికులకు తూర్పు ఆఫ్రికా సైగోన్ జీలాలు చూపిన ఆతిథ్యమర్యాదలకు భార్నార్డు తన కృతజ్ఞత తెలియజేశాడు.

అమెరికా శాంతిని రక్షిస్తుంది

ట్రూమన్ ఉద్ఘాటన

న్యూయార్కు, జూన్ 17. తమ, పట్టుదల, భగవంతుని దయ పీటితో అమెరికా శాంతిని సంరక్షించడమేగాక, స్వతంత్ర మార్గానుగామియై తన జీవితి మార్గాన్ని గూడా నిలుపుకోగలదని ట్రూమన్ నేడు ఆబ్రహాం లీన్‌కన్ సమావేశానికి పంపిన సందేశంలో ఉద్ఘాటించారు.

అమెరికన్ నావికుల సమ్మె

న్యూయార్కు, జూన్ 17 తమ జీతాలను హెచ్చించేదాకా, తాము యాత్రికుల నౌకలనుగాని, ప్రయాణీకుల నౌకలనుగాని, నడపబోవడంలేదని అమెరికాలో సమ్మెకు దిగిన 60 వేలమంది నావికులు ప్రకటించారు.

అమెరికా నౌకాశాఖలో మరోకొత్త దళాన్ని నిర్మించడానికి ప్రభుత్వసంకల్పం

ఎక్కడలేని ఆశ్చర్యమూ ముచ్చటా కలుగుతున్నాయనీ, ఆయన అన్నాడు భారతీయ నావికులకు తూర్పు ఆఫ్రికా సైగోన్ జీలాలు చూపిన ఆతిథ్యమర్యాదలకు భార్నార్డు తన కృతజ్ఞత తెలియజేశాడు.

పాకిస్తాన్‌లో ఘోరమైన రైలుప్రమాదం: 40 మంది మరణం

కరాచీ, జూన్ 18: నిన్న ఘోట్కీ స్టేషనలో, క్వెట్టా పాసింజరు ప్లాటుఫారమ్‌మీద నిలిచి వుండగా, వెనకనుంచి ఒక గుడ్సుబండి వచ్చి పాసింజరులో దీకొనగా, 40 మంది ప్రయాణీకులు మరణించడమూ అనేకమంది గాయపడడమూ జరిగింది ఘోట్కీ కరాచికి ఉత్తరంగా 336 మైళ్లలో వుంది ఈ ప్రమాదవార్త తెలిసిన వెంటనే సుక్కూర్ నుంచి ఘోట్కీకి ఒకస్పెషల్ రైలుపంపించబడింది ప్రభుత్వాధికారులూ, ముస్లింలీగు, సేవసమితి గార్డు తుతిగాత్రులకు చేతనైనసహాయం అంతా చేస్తున్నారు పాకిస్తాన్‌లో ఇంత తీవ్రమైన రైలుప్రమాదం ఇదివరకు ఎన్నడూ సంభవించలేదని రైల్వే అధికారులు వ్యాఖ్యానించారు.

ప్లాటుఫారమ్‌పద్ద రైలుమార్గంఅంతా, పగిలిపోయిన కొయ్య ముక్కలతోను, చెత్తచెదారంతోను నిండి పోయింది. కాని త్వరలోనే రైలుమార్గాన్ని మళ్లీ పరిపుష్టపరచి, రైళ్ల రాకపోకలకు అనువుగా చేశారు. పాకిస్తాన్ పశ్చిమోత్తర రైల్వే జనరల్ మానేజరూ, చీఫ్ ఆపరేటింగు సూపర్నెంటూ, చీఫ్ మెడికల్ ఆఫీసరూ అప్పటికప్పుడే ప్రమాద స్థలానికివచ్చి కావలసిన ఏర్పాట్లన్నీ చేస్తున్నారు అధికారులు ప్రమాద హేతువులను గురించి దర్యాప్తు జరుపుతున్నారు.

కమ్యూనిస్టు ఆక్రమిత ప్రాంతంపై అమెరికన్ అష్టమసైన్యం విజృంభణ

కొరియాయుద్ధంలో సమితిసేనల విజయపరంపర

టోకియో, జూన్ 18 అమెరికన్ అష్టమసైన్యం తాలూకు సాయుధబలాలు, పదాతిబలాలు నేడు ఇంజిన్ నదినిదాటి, కమ్యూనిస్టు ఆక్రమణలో వున్న ప్రాంతంమీద విరుచుకుపడ్డాయి

ఇంజేకు ఉత్తరంగావున్న పర్వతాలమీద స్థావరాలు ఏర్పాటు చేసుకొన్న కమ్యూనిస్టు బలాలను సమితిసేనలు అచ్చటినుండి పారదోలాయి యాంగు, హాంగ్యేప్రాంతాలలో తమసైన్యాలు కమ్యూనిస్టు ప్రతిఘటన ప్రతిహతం చేసుకుంటూ రెండు మూడువేల గజాలదాకా పురోగమించినట్లు అమెరికన్ అష్టమసైన్య కార్యాలయం వారు ప్రకటించారు

మధ్యరంగంలో సమితిబలాలు యాంగ్యోపశ్చిమంగానూ, చార్వాన్‌కు ఉత్తరంగానూ తీవ్రమైన దాడులకు దిగాయి

కొరియాలో సమితిసేనల వెనకట్టున కమ్యూనిస్టుల గెరిల్లాదళాలు తీవ్రంగా కొనసాగుతున్నట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది సువాన్‌లోవున్న అమెరికా విమానాశ్రయంమీద కమ్యూనిస్టు విమానాలు దాడిచేసినట్లున్నూ, మూడు శత్రు విమానాలను కూల్చినట్లున్నూ మాస్కో రేడియో ప్రకటించింది

నిన్నటిరోజున యాలూ నదిమీదుగా వచ్చిన కమ్యూనిస్టు విమానాలకు, సమితి విమానాలకు ఘోరసమరం జరిగింది. ఇరవై నిమిషాలు ఈ పోరాటం జరిగిన తరువాత, ఆ విమానాలు మంచూరియాలోనికి దూసుకుపోయాయి. సమితి విమానాలన్నీ సురక్షితంగా తమ స్థావరానికి వచ్చి చేరుకున్నాయి కమ్యూనిస్టు విమానాలలో ఒకదానిని తాము కూల్చివేట్లున్నూ, అరింటిని గట్టిదెబ్బ తీసినట్లున్నూ, వైమానికులు చెబుతున్నారు

ఈ రోజున జరిగిన యుద్ధ విమానంలో 8 అమెరికన్ సూపర్ జెట్ విమానాలు, 5 కమ్యూనిస్టు ఎమ్. ఐ. జి 15 విమానాలను ధ్వంసం చేసినట్లు, మరి రెండు కమ్యూనిస్టు విమానాలకు దెబ్బ తగిలినట్లు ఇక్కడ ప్రకటన జరిగినది.

ఫ్రెంచి ఇండియా ప్రతినిధి ఎన్నిక

ఓట్ల పరిశీలనకు ప్రత్యేక సంఘ నియామకం

కరైకాల్, జూన్ 18 పారిస్‌లో ఫ్రెంచి జాతీయ శాసనసభలో పాలనాసభల ఫ్రెంచి ఇండియా ప్రతినిధి ఎన్నిక పందర్భంలో నిన్న పడిన ఓట్ల పరిశీలనకు గాను ఫ్రెంచి ఇండియా ప్రభుత్వంవారు 5 గురు సభ్యులున్న ఒక ఎన్నిక పరిశీలన సంఘాన్ని నియమించింది

7 గురు అభ్యర్థులు పోటీచేసిన యీ ఎన్నికలలో ఓట్ల లెక్కింపు సాగుతున్నది ఫలితం ఒకటి, రెండు రోజులలోగా బహిరంగం కాగలదని అధికారవర్గాలవారు అంటున్నారు

గతరాత్రి ప్రకటించబడిన తాత్కాలిక ఫలితాలనుబట్టి, ఎం. గాబర్ట్‌గారికి 21,616 ఓట్లు, మరొక అభ్యర్థిఅయిన ఎం. మాంబర్ట్ పరవాసీగారికి 36 ఓట్లు వచ్చినట్లు తెలుస్తున్నది మొత్తం ఓట్ల సంఖ్య 27,055

ఫ్రెంచి ఎన్నికల ఫలితాలు

పారిస్, జూన్ 18 ఫ్రెంచి శాసనసభలో వున్న మొత్తంసీట్లు అరువందల ఇరవైఏడింటికి, ఇంతవరకు 249 సీట్ల ఫలితాలు తేలాయి ఈ 249 సీట్లలోను సోషలిస్టు, రాడికల్, ఎమ్. ఆర్ పి పార్టీల సమ్మేళనానికి 126 సీట్లు.

కమ్యూనిస్టులకు 41 డిగాల్ పార్టీకి 42 సీట్లు వచ్చాయి సోషలిస్టు, రాడికల్, ఎమ్. ఆర్ పి పార్టీలకు పోల్చేరుగా వచ్చిన సీట్లసంఖ్యలివి —సోషలిస్టులు 48, రాడికల్స్ 41; ఎమ్. ఆర్. పి. 37.

ఆయా పార్టీలకు వచ్చిన వోట్లసంఖ్య చూస్తేమాత్రం, కమ్యూనిస్టులదే పైచెయ్యిగా వుంది, ఇంతవరకూ పడ్డమొత్తం వోట్లలో నూటికి 25 పైగా కమ్యూనిస్టులకూ, 25 కు కొంచెం తక్కువగా డిగాల్ పార్టీకి, తక్కినవి సోషలిస్టు రాడికల్ ఎమ్. ఆర్. పి పార్టీలకూ వచ్చాయి.

తలపని తలంపుగా మాజీ సోషలిస్టుప్రధాని ఎమ్. పాల్ రమాదియర్ జనరల్ ఎన్నికలలో ఓడిపోయాడు. ఇదివరకూ కాబోయే ప్రధాన మంత్రిగావున్న హెన్రీ క్వెయిల్, విదేశాంగ మంత్రిగా వున్న రాబర్ట్ షూమన్ ప్రభృతులు ఎన్నికఅయినారు.

రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యక్షుని సంతకం

న్యూఢిల్లీ, జూన్ 18: పార్లమెంటు త్రింద పటి సమావేశంలో ఆమోదించిన రాజ్యాంగ సవరణ బిల్లుమీద అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ఈరోజు సంతకం చేశారు.

దక్షిణాఫ్రికా జాతివిచక్షణ విధానం

బ్రిటన్‌కు గోల్డ్‌కోస్టు నాయకుని హెచ్చరిక

లండన్, జూన్ 16: "దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్ అనుసరిస్తున్న జాతి విచక్షణ విధానాన్ని బ్రిటిష్ ప్రజలు, ప్రభుత్వముకూడా బలపరచడంలేదని నాకు నేస్పష్టంకావలసి ఉన్నది. అట్లు జరుగని పక్షంలో ప్రస్తుత పరిస్థితిపై చర్చించే నిమిత్తం ఒక సమావేశం జరపాలని పశ్చిమ ఆఫ్రికా ప్రజలు ఆందోళన చేయకమానరు" అని గోల్డ్‌కోస్టు ప్రభుత్వనాయకుడు క్వామే నిక్రూమా గత రాత్రి ఇక్కడ ప్రకటించారు.

ఆఫ్రికనులు, వెస్టుఇండియనులు పాల్గొన్న సమావేశంలో ప్రసంగిస్తూ "ఆశాడు అట్టి సమావేశం జరుపవలసిన బాధ్యతే శాస్త్రికూడా ఉంటుంది" అని ఆయన చెప్పారు

కేంద్ర ఆఫ్రికా సమస్య ప్రాంతానికే ప్రతిపాదనపై ఆయన ఇలా వ్యాఖ్యానించారు: "అట్టి సమాఖ్యలో ఆఫ్రికావాసులకు యెట్టి ప్రతిపత్తి ఉండేది స్పష్టంకావాలి. ఇప్పటి ఆర్థిక వ్యవస్థాస్వరూపం మార్చు చేయడానికే నేను, నా పక్షముకూడా పోరాడుతున్నాము. గోల్డ్‌కోస్టు ప్రజలకు సంపూర్ణమైన స్వపరిపాలనాధికారం లభించాలని మాకోరిక. ఇప్పటి రాజ్యాంగంపట్ల మాకు సంతృప్తి లేదు అయినా దానిని ఆచరణలోపెట్టి పరిశీలించడానికి అంగీకరించాము."

ఆగస్టుకు ఇండియాకు 2 లక్షల టన్నుల అమెరికా ధాన్యాలు

వాషింగ్టన్, జూన్ 18. అమెరికా ఆగస్టు నెలకు మరో 2 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను కేటాయించినట్లు అమెరికా వ్యవసాయ శాఖవారు ప్రకటించారు.

హరిజనులకు, వెనుకబడిన జాతులకు 100 కి 40 స్థానాలు కేటాయింపు

వృత్తి కళాశాలల్లో ప్రవేశార్హతలు: రాష్ట్రప్రభుత్వనిర్ణయం

చెన్నపట్నం, జూన్ 18 మద్రాసు మంత్రివర్గం ఈ వారం సెక్రటేరియటులో సమావేశమై వృత్తికళాశాలలో విద్యార్థుల ప్రవేశమునకు కమ్యూనల్ జి. ఓ స్థానే కొత్త ఏర్పాట్లు చేశారు ఈ యేర్పాట్లు అనుసరించి హరిజనులకు 15%, వెనుకబడిన తరగతులకు 25% ప్రత్యేకించినట్లు తెలుస్తోంది. ఇదివరకే మొత్తం 15 లేదా 20 సీట్లు ప్రభుత్వోద్యోగులకు, రాజకీయ బాధితుల బిడ్డలకు యిచ్చేందుకు ప్రభుత్వంవారి రిజర్వులో నుంచుకొనియున్నారు.

మొదట్లో ఇంటర్మీడియటు పరీక్షలో 45% మార్కులకు తక్కువకాని దరఖాస్తుదార్లనుండి సీట్లను భర్తీ చేస్తారు మొదట చేసిన సెలెక్షనులలోనే హరిజనులు వెనుకబడిన తరగతి వారలకు రిజర్వుచేసినస్థానములు భర్తీ అయితే తరువాత వారికి ప్రత్యేక రిజర్వేషను ఉండదు వారికి 45% మార్కులు ఇంటర్మీడియటు పరీక్షలోనే వచ్చియుండాలి

ఇంజనీరింగ్ కాలేజి మెడికల్ కాలేజి ఎగ్రికల్చరల్ కాలేజీలకు విద్యార్థులను ఎంచుటకు మూడు కమిటీలు నియమించడానికి నిర్ణయించినట్లు తెలుస్తున్నది

ఈ కమిటీలకు ప్రిన్సిపాలు సెక్రటరీలుగ నుంటారు.

కొరత ప్రాంతాలకు కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, జూన్ 17: దేశంలో కొరత ప్రాంతాలకు జూన్ మొదటివారంలో కేంద్ర ఆహారశాఖవారు 1 లక్ష 84 వేల 9 వందల టన్నుల ఆహారధాన్యాలు సరఫరా చేసినట్లు తెలుస్తున్నది

ఇందులో మద్రాసుకు 17 వేల టన్నులు పంపబడినాయి.

ఇండియా ప్రభుత్వంనుండి ఆహారసప్లయిలు

చెన్నపట్నం, జూన్ 18 చెన్నరాష్ట్రానికి 10 లక్షల ఆహారధాన్యము లిచ్చుటకు ఇండియా ప్రభుత్వం అంగీకరించి యున్నది అందులో 3 లక్షల టన్నుల యీ వరకు అందింది. మిగతా 7 లక్షలటన్నుల ధాన్యము 7 మాసాలలో సప్లయి కాగలవు. ఆహారధాన్యములు అందేకొద్దీ జాతిని నిలవయుంచుకొనుటకు వలయు గిడ్డంగులను తయారుగా నుంచుకోవలసిందని జిల్లా కలెక్టరులకు ప్రభుత్వం ఆదేశించియున్నది.

ప్రకటన

శ్రీ యం యస్. ప్రకాశరావు, బి యస్‌సి, యల్ యల్ బి, గారిని విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలకు "ఏజన్సీ నూపరింటెండెంటు" గను శ్రీ బి లక్ష్మీనాయుడుగారిని శ్రీకాకుళం, ఒరిస్సాలకు "ఏజన్సీ నూపరింటెండెంటు" గను నియమించితిమని ప్రకటింప సంతసించుచున్నాము.

మా విశాఖపట్నం బ్రాంచి ఆఫీసు ఇన్‌కార్పొరేటెడు ఫీల్డు ఆఫీసర్లుగ ఉండెదరు.

మద్

గంటల పంచాంగం

ఖర సం॥ జ్యేష్ఠ శు॥ పూర్ణిమ
1951 సం॥ జూన్ 19 మంగళవారం
సం॥ పూర్ణిమ సా 6-4 జ్యే వ 11-24 వర్జ్యం సా 6-21 ల 7-45 వ.
జి॥ ప్రథమ జూన్ 20 బుధవారం
జి॥ ప్రథమ వ 2-7 మూ వ 8-16 పూషా తె 5-18 వర్జ్యం ఉ 6-58 ల 8-16 వ రా వ 4-41 ల 6-5 వ.

ఆంధ్రపత్రిక

ఒకసారేమి యొనరించి నన్నగల్గె
ఉత్ప్రియము తన కుమారుఁడు కగు ఆ
కొడుకు నడపెడుతనికి నవాయువుమ
తనయునకు మ్రొక్కుదుమ్ మెల్లన్. (మహాభారతము)

ఖర సం॥ జ్యేష్ఠ శు॥ పూర్ణిమ
మంగళవారం

హైదరాబాదు కాంగ్రెసు

హైదరాబాదుకు సంబంధించిన సమస్తసమస్యల సత్వర పరిష్కారమునకు సంస్థానమును వివిధభాషాప్రాంతములుగ విభాగింపుట ఒక్కటేమార్గమని కాలము గడచిన కొద్ది స్పష్టమగుచున్నది సంస్థాన విభాగము విషయమున ఎక్కువ పట్టుదలగనున్న శ్రీ స్వామి రామానందతీర్థ కాంగ్రెసు నాయకత్వము నుండి విరమించుటతో ఈ ఉద్యమము కొంత బలహీనమైనది ఈ మార్పుతో సంస్థాన కాంగ్రెసు కూడ క్రమముగ బలహీనమైనది కాంగ్రెసువాదులలో చీలికలు ఏర్పడినవి శ్రీ స్వామి రామానందతీర్థ రాజకీయములనుండి పూర్తిగ విరమించుకొనెను మరికొందరు ప్రముఖులుకూడ వారిమార్గమునే అనుసరించిరి. అందువలన సంస్థాన కాంగ్రెసులో ఐక్యత ఏర్పడినదని, అధ్యక్షుడు బిందూగారి నాయకత్వమును కాంగ్రెసువాదులు అందరు అంగీకరించిరని జరుగుచున్న ప్రచారము నకు కొంత ఆధారమున్నట్లు కన్పించెను క్రిందటి శనివారము విశారాబాదులో జరిగిన సంస్థానకాంగ్రెసు సర్వసభ్యసమావేశ ధోరణిని గమనించిన గత రెండుసంవత్సరములలో సంస్థానకాంగ్రెసు వాదుల మధ్య ఐక్యతకంటె అనైక్యతే వృద్ధిపొందుచున్నట్లు ఋజువగును

అఖిలభారత కాంగ్రెస్ సంఘము సంస్థాన కాంగ్రెస్ వ్యవహారముల విషయమున ఖచ్చితమైన, నిర్దుష్టమైన విధానమును అనుసరింపలేకపోవుట వలన పరిస్థితులు మరింత విషమించినవి హైదరాబాదు సంస్థానమునకు ఒకే ప్రదేశ్ సంఘము ఉండవలెనా లేక మూడు భాషాప్రాంతములకు మూడు ప్రదేశ్ సంఘములు ఉండవలెనా యను విషయములో అఖిలభారత కాంగ్రెస్ సంఘమే ఒక నిర్ణయము చేసియుండిన సంస్థానములో కాంగ్రెస్‌సంస్థ విచ్ఛిత్తిని నివారించుట సాధ్యమయ్యేదేమి తెలంగాణా కాంగ్రెస్ సంఘమువారు సంస్థానమునకు మూడు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘములు ఉండవలెనని ఇప్పటికి ఎన్ని పర్యాయములో తీర్మానించియుండిరి క్రిందటి శుక్రవారము విశారాబాదులో సమావేశమైనవెను కటి తీర్మానములను పునరుద్ఘాటించెను అయినను అఖిల హైదరాబాదు కాంగ్రెస్ సంఘము ఇందుకు భిన్నముగ సంస్థానమునకు అంతటికి ఒక ప్రదేశ్ కాంగ్రెస్ సంఘము ఏర్పడవలెనని తీర్మానించెను. ఇట్లుగాక మూడు భాషాప్రాంతములకును విడివిడిగ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘములు ఏర్పడిన భాషాప్రాంతములుగ సంస్థానమును విభజించుటకు ప్రాతిపదిక ఏర్పడియుండెడిది.

నేడు అఖిల హైదరాబాదు కాంగ్రెస్ సంఘమునందు తెలుగు పక్షములు ఏర్పడుటకు సంస్థాన భవిష్యత్తుపై కాంగ్రెస్ వాదులలో రెండు అభిప్రాయములుండుటే కారణము సంస్థాన కాంగ్రెస్ భవిష్యత్ స్వరూపమునుగురించి కాంగ్రెస్ ఎన్నికలు పూర్తియైన తరువాత ఏర్పడు కాంగ్రెస్ సంఘములు తీర్మానించుట నబబుగ నుండెడిది కాని అనలు అట్టి ఎన్నికల నిర్వహణ విషయముననే కాంగ్రెస్ వాదులలో తీవ్రమైన అభిప్రాయభేదములున్నట్లు కన్పించును ఎన్నికల నిర్వహణ సంఘమునందు ఎవరు సభ్యులుగ నుండవలెను అను విషయమున ఆజ్ఞాకమిటీవారొక నిర్ణయ మునకు రాలేకపోయిరి అందువలన కాంగ్రెసు ఎన్నికల నిర్వహణకు సరికొత్తసంఘమును నియమింపవలెనని, అట్టిసంఘ నిర్మాణముపై కాంగ్రెసు అధ్యక్షునితో సంప్రతింపులు జరుపవలెనని దాదాపు నూరుమంది సభ్యులు విశారాబాదు సమావేశమునందొక ప్రతిపాదనచేసిరి అధికారమునందున్నవారు ఈప్రతిపాదనను దర్పకు రాకుండ చేయుట అంత హర్షింపతగినదిగాదు. కాంగ్రెసు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఇతరతటి ప్రధానవిషయముపై హైజరైన సభ్యులలో దాదాపు సగముమంది చేసిన ప్రతిపాదనను సభ్యులు విచారించుట, అందుపై అభిప్రాయమును తెలుపుట అవసరము అధికారము నందున్నవారు కొంత విశాల దృష్టితో వ్యవహరించిన ఈసమస్య అందరికి తృప్తికరముగ నుండునట్లు పరిష్కారమై యుండెడిది

అఖిలభారత కాంగ్రెసు సంఘమైనను సంస్థానకాంగ్రెసు వ్యవహారములను ప్రత్యేకశ్రద్ధతో పరిశీలించి, ఇతర రాష్ట్రములందేర్పడునట్టి పరిస్థితులు సంస్థానమునందును ఏర్పడకుండ చూడవలసి యున్నది మూడు ప్రదేశ కాంగ్రెసుసంఘములను నెలకొల్పుట ద్వారానే ఇది సాధ్యము.

జూన్ 24 నుండి మళ్లీ 12 ఔన్సులు

కోతనుద్దుచేయ ప్రభుత్వనిర్ణయం

చెన్నపట్నం, జూన్ 18: ఆహార రేషనులో యిదివరకు యుండిన 12 ఔన్సుల రేషనుప్రమాణములో ఇండియా ప్రభుత్వము ఆదేశానుసారం తగ్గింపబడిన 8 ఔన్సుల రేషనును మదరాసు ప్రభుత్వం జూను 24 వ తేదీ నుండి పునరుద్ధరించుటకు నిశ్చయించియున్నది పై తేదీనుండి స్థానాంతరీ రేషను ప్రాంతాలలో ప్రధానముగా బియ్యము రేషను తీసుకునే కార్డులు గలవారికి 8 ఔన్సుల బియ్యం తిరిగి 4 ఔన్సులు గోధుమలు లేదా మరి మైలో యిస్తారు మిగ్గెడు ఆహారము కార్డులవారికి 8 ఔన్సుల బియ్యము మిగతా 8 ఔన్సులు గోధుమలు లేదా మరి మైలో యిస్తారు ఔన్సులు తీసుకొనే వారికి యిదివరకు ఒక ఔన్సుబియ్యము బదులుగా రెండు ఔన్సుల బియ్యము 10 ఔన్సుల గోధుమలు లేదా మరి మైలో యివ్వబడును.

జిల్లాలందు రిలీఫ్ దుకాణాలలో రేషను ప్రమాణము 6 నుండి 12 ఔన్సులకు పెంచి అందు 2 ఔన్సుల బియ్యము తిరిగి 10 ఔన్సులు గోధుమలు లేదా మరి మైలో యిచ్చుటకు ప్రభుత్వం ఉత్తరవు చేసియున్నది. తిరుగుజిల్లాలలో అవసర ఉద్యోగ వర్గాలకు స్థానాంతరీ రేషను క్రమమే అనుసరించడమగును.

ఈరీతిని రేషను పెరిగినను పోజనం హోటళ్ళ రేషను ప్రమాణం మాత్రం మారదని తెలుస్తున్నది.

నెహ్రూ కార్యక్రమం

జూన్ 25 వ కోసీనదీ ప్రాంత సందర్శనం

పాట్నా, జూన్ 18 కోసీ నదిలో ప్రతి ఏడూ జూలై, ఆగస్టులలో వరదలు వచ్చి అనేక ప్రాంతాలు జలమయమై పోతూ వుంటాయి పండిట్ నెహ్రూ పాట్నా నుంచి దర్భాంగాకు తిరిగి వచ్చిన తర్వాత, జూన్ 25 వ ప్రాతఃకాల విమానంమీద కోసీ నదీ పరివర ప్రాంతాలను చూసి రావడానికి సంకల్పించారు విమానంలో పండిట్ నెహ్రూతో బాబూ బీహారు ప్రధానమంత్రి శ్రీకృష్ణసింహగారూ, కొంతమంది ప్రభుత్వోద్యోగులున్నారు.

పాక్ ప్రభుత్వ సలహాదారు పదవికి లాయక్ అలీ రాజీనామా

కరాచీ, జూన్ 18 హైదరాబాద్ మాజీ ప్రధాని మీర్‌లాయక్ అలీ పాకిస్థాన్ ప్రభుత్వ రక్షణశాఖ సలహాదారుపదవికి, అభిప్రాయ భేదాలవల్ల రాజీనామా ఇచ్చినట్లు పాకిస్థాన్ పత్రికలు వ్రాయుచున్నవి.

నేపాల్‌లో భారత ప్రధాని

రెండోరోజు కార్యక్రమాలు

ఖట్మాండు, జూన్ 17 నేపాలులో తన ఉనికి రెండోరోజున పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ స్వాగతపత్రాలను స్వీకరించారు చరిత్రప్రసిద్ధములైన స్థలాలు చూచారు బహుమందికి దర్శనం ఇచ్చారు సాయంత్రం బిటిష్ రాయబారి ఇచ్చేవిందును ఆరగించి రాత్రికి మహారాజుతో సింహదర్బారులో భోజనం చేస్తారు

ఇవాళ్ళ ఉదయాన్నే నెహ్రూ గుహ్యేశ్వరస్వామిని పశుపతి నాథస్వామిని సేవించారు ఈరెండు దేవాలయాలు చాలా ప్రసిద్ధము లైనవి.

అతిథ్యాత్ అయిన బైన్‌బార్ మైదానంలో జరిగిన సన్మాన సభలో, దాదాపు 15 వ్యవస్థలవారు సమర్పించిన స్వాగత పత్రాలను స్వీకరించారు ఈస్వాగతపత్రాలలో వారు నెహ్రూను భారత స్వాతంత్ర్య ప్రదాత అని, దళిత ప్రజారక్షకుడని, ఉగ్గడించారు నెహ్రూ ఈసన్మాన పత్రాలకు సమాధానం ఇస్తూ భారతదేశానికి నేపాలు వ్యవహారాలలో చేయిచేసుకోవాలన్న ఉద్దేశం లేదని, సాంఘిక, సాంస్కృతిక సంబంధాలుతప్ప రెండు దేశాలమధ్యను పెంపొందాలని మాత్రమే కోరుచున్నదని ఉద్ఘాటించారు.

మధ్యాహ్నం భోజనంచేసే ముందు పండిత నెహ్రూ నేపాల్ మంత్రులకు ఇతరులకు దర్శనం ఇచ్చారు నెహ్రూ నేపాల్ సర్వసేవాని జనరల్ కౌంజర్ ఇంట్లో భోజనం చేశారు.

మధ్యాహ్నం భారత ప్రధాని పశుపతి పట్టణ శిల్ప ప్రదర్శనాన్ని సందర్శించారు అతిథ్యాత్ నేపాలీ గాంధీ స్మారక నిర్మాణ కార్యక్రమ శంకుస్థాపనాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంలో జరిగిన సభకు మహారాజు అధ్యక్షత వహించారు.

సాయంత్రం నెహ్రూ సపరివారంగా పోయి గోదావరి పూటలను చూచివచ్చారు

కూచ్ బీహారు పోలీసు కాల్పుల గురించి దర్యాప్తు

కూచ్ బీహార్, జూన్ 16 ఏప్రిల్ 21 వ తేదీన యిక్కడ జరిగిన పోలీసు కాల్పుల గురించి న్యాయమూర్తి సుహరాయ్ ఈ వేళ మళ్లీ విచారణ సాగించారు

కాల్పులలో చనిపోయినవారి పోస్టుమార్టమ్ రికార్డులను పరిశీలించ నివ్వవలసిందని, గుప్త భయ్యాగారు (కాన్సిల్ ఆఫ్ ఆక్షన్ 5) కోరగా పోలీసుసూపరింటెండెంటు తరఫున వకీలు జి. ఘటక్ గారు అట్లా వల్లకాదని అభ్యంతర పెట్టారు దానిమీద గుప్త భయ్య, జలియన్‌వాలా బాగ్‌కేసు విచారణలోకూడ ఇలాంటి ఆక్షేపణలు ఎవరూ లేవదీయలేదనీ డయర్ అంతటివాడు ఆ విచారణలో తోడిగా తేలాడనీ, అటువంటిది ఇప్పుడు ఘటక్‌గారు ఇలాంటి ఆక్షేపణ లేవదీయడం విస్మయ జనకంగా వుందనీ విమర్శించారు

అప్పుడు కవితాబాసుతప్ప కాల్పులలో చనిపోయిన తొమ్మిదిమంది రికార్డులు పరిశీలించ నివ్వవచ్చునని ఘటక్ గారు అంగీకరించారు కవితాబాసును చిత్రహింస చేశారని కొందరు సాక్షులు వాంగ్మూలాలు యిచ్చినట్లు ప్రకటించ బడిందనీ, ఈ వాంగ్మూలాల సారాంశాన్ని తనకు అందజేసింతవరకూ గుప్తగారిని కవితాబాసు పోస్టుమార్టమ్ రికార్డులు పరిశీలించ నివ్వకూడదనీ ఆయన అన్నారు

బ్రిటిష్ కార్మికపక్షం

రాజీనామా ఇచ్చినమంత్రి బెవాన్ ప్రకటన

బర్‌మైల్, స్కాట్లండ్, జూన్ 17 "బ్రిటిష్ ప్రభుత్వంకుంచి కొందరు మంత్రులు ఇటీవల రాజీనామా ఇచ్చారంటే, ప్రస్తుత ప్రభుత్వంమీద వారికి విశ్వాసమూ గౌరవమూ లోపించి పోయాయని అనుకోకూడదు కార్మికపక్షంలో ఎవరికీ ఎవరితోను ప్రాతిపదిక సూత్రాలమీద అభిప్రాయ భేదాలు లేవు. వచ్చిన అభిప్రాయభేదాలన్నీ కూడా కార్యాచరణ విధానాలను గురించి నవేకాని ఇతరమైనవి కావు" అని ఎన్యూరిన్ బెవాన్ ఈ వేళ యిక్కడ అన్నాడు ఆయుధోత్పత్తి కార్యక్రమంవల్ల ప్రజాపామాన్యాయొక్క జీవనప్రమాణం క్షీణించిపోతున్నదని ఆయన విమర్శించాడు ప్రభుత్వం చేస్తున్న లోపాలను చూపించటం అవమర్యాదగా భావించకూడదు సమాజంలో పైతరగతి వారిలోంచే కార్మికప్రభుత్వం మంత్రులను నాయకులను ఎన్నుకొంటోంది, ఈ తప్పుడు ధోరణికి ఎంత త్వరగా స్వస్తి చెబితే అంతమంచిది సోషలిస్టు ఉద్యమంలో కేవలం మనసారాగాక హృదయ దఫ్నుంగా నిష్ఠాత్ములైన వారినే, పైపదవులకు నియమించాలి." అని ఆయన కోరాడు.

బ్రహ్మపుత్రలో వరదలు

షిల్లాంగ్, జూన్ 17: బ్రహ్మపుత్రా నదిలో వరదలు రావటం మూలాన ఈవారం రోజుల్లో అనేక పడవ ప్రమాదాలు సంభవించాయి. ఈప్రమాదాల్లో మొత్తం 25 మంది జాడా మరణించినట్లు తెలుస్తున్నది నదిలో ఉత్తరపుఒడ్డునవదక్షిణపుఒడ్డుకు7 గ్రామాలు జలమయమై పోయాయి. సెంగజాన్ వద్ద ఒక రేషన్ షాపు కొట్టుకు పోయింది

టర్కీకి అజ్జం పాషా రాయబారం

అంకారా, జూన్ 17: టర్కీ ప్రజలకు, అరబ్ రాజ్యాల ప్రజలకు ఉన్న స్నేహ సంబంధాలను దృఢపరిచే నిమిత్తం తాను టర్కీకి వచ్చినట్లు అరబ్‌లీగ ప్రధాన కార్యదర్శి అజ్జం పాషా నేడు ప్రకటించాడు అజ్జం పాషా క్రిందటి సారి వారంరోజు ఇక్కడికి వచ్చారు ఆయన టర్కీ ప్రభుత్వాధికారులతో సంప్రదింపులు జరిపారు

తమ సంభాషణలు విజయవంతంగా కొనసాగినట్లు అజ్జం పాషా చెప్పాడు.

కొత్తపార్టీలో సోషలిస్టులు చేరెదరా?

ఆచార్య కృపలానీ ప్రకటన

పాట్నా, జూన్ 18 ఆచార్య కృపలానిగారు యునైటెడ్ ప్రెస్ ప్రతినిధితో మాట్లాడుతూ యిలా అన్నారు:

కొత్తగా ఏర్పడిన కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీయన్నూ సోషలిస్టుపార్టీయన్నూ ఏకము కావలెనే అభిప్రాయము ఉభయ పక్షములలో ఎవ్వరూ తెలియజేయలేదు కాని ఉభయులు కలిసి పని చేయడానికి చాలా అవకాశం ఉంది. రాబోయే ఎన్నికలయందు అట్టి అవకాశం కలదు కొత్తపార్టీ ఏర్పాటుకాకపూర్వమే జయప్రకాశనారాయణగారితో నేను మాట్లాడినాను ఉభయ పార్టీలు పరస్పరంగా లీనం కావడం అసంభవం గాంధీమహాత్ముని ఉపదేశములే యికిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీకి ప్రబోధాత్మక సిద్ధాంతములు. ఆ సంగతి జయప్రకాశగారికి కూడా తెలుసు. అందువల్ల ఈ రెండు పార్టీలు అంతర్లీనం కావడం వీలుపడదు.

జయప్రకాశ-రంగా సంభాషణలు

యన్. జి. రంగాగారు నేడు జయప్రకాశనారాయణగారి ఆహ్వానంమీద వారి యింటి వద్ద కలిసికొని వారితో ఒకటిన్నర గంటలసేపు రాజకీయ వ్యవహారాలు రైతుజన సమస్యలు చర్చించారు

కృపలానీతో బీహారుమంత్రిసంభాషణ

బీహారురాష్ట్ర ఆహారమంత్రి అనుగ్రహనారాయణసింహాగారు నిన్న కృపలానిగారి బసవద్ద వారిని కలిసికొని మాట్లాడిరి.

కార్మికులకు కృపలానీ హెచ్చరిక

50 మంది కాంగ్రెసుపక్ష కార్మిక నాయకులు కాంగ్రెసువిడిచి కృపలానీగారి కొత్తపార్టీలో చేరిరి. ఈ 50 మంది కాంగ్రెస్ కార్మికనాయకుల సమక్షమున ఉపన్యసిస్తూ యిలా అన్నారు

ఇంతవరకున్నూ ఇండియాకు నేపనలు శ్రేయోయూనియను కాంగ్రెసును, కాంగ్రెసు మహాసంస్థ తన చేతి కీలుబొమ్మగా ఉపయోగించుకొన్నది ఇండియను నేషనలు శ్రేయోయూనియను కాంగ్రెసు లోని వారు దానిని విడిచి పెట్టి యికిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీలో చేరగోరుచున్నారు కాని, నాకొత్తపార్టీకి దాసోహం అనవలెనని నేను కోరుటలేదు కార్మికవర్గములు ఏ రాజకీయ పార్టీకైనను లొంగియుండకూడదు. విద్యార్థిసంఘములుకూడా యిదేవిధంగా కాంగ్రెసుకు దాసోహం అవకూడదు ఈ విద్యార్థిసంఘములుకూడా రాజకీయపక్షముల ప్రభావమువల్ల భ్రష్టమైనవి.

ఈ పక్షకు అధ్యక్షుతనవహించిన శివన్లాల్ సక్సేనాగారు ఉపన్యసిస్తూ తమ పార్టీకి చెందిన కార్మికులు కృపలానీగారి సలహాను శిరసావహిస్తారని అన్నారు.

ఉత్తరప్రదేశ్ మంత్రి సంకల్పప్రకటన

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ అభివృద్ధి శాఖామంత్రి కేశవదేవుమాలవ్యాగారు పత్రికాప్రతినిధులతో యిలా అన్నారు నేను కాంగ్రెసు సభ్యత్వానికి ఇంకా రాజీనామాయివ్వలేదు కాని నేను త్వరలో నే ఆప్రకారంగా చేయదలచి యున్నానని నా మిత్రులకు తెలియును నేనున్ను, రఫీఅహ్మద్ కిద్వాయిగారున్ను కాంగ్రెసుకు రాజీనామా యిస్తే ఉత్తరప్రదేశ్‌లో చాలామంది కాంగ్రెసు ప్రచారకులు మాతోబాటు రాజీనామాలు యివ్వడానికి సిద్ధంగావున్నారు.

కృపలానీ అస్సాంపర్యటన

ఒక వారమురోజులు కృపలానీగారు అస్సాంలోని ముఖ్యమైన రాజకీయ వ్యవహార కేంద్రములను సందర్శించుటకు అచటపర్యటన చేస్తారు. కృపలానీ అధ్యక్షుతన పలగాంగులో సభజరుగును. గాంధీతత్వ సిద్ధాంతములపై నమ్మకముగల అభ్యుదయ వర్గమువారున్ను కాంగ్రెసు విముఖులున్ను సమావేశ మవుతారు.

జయప్రకాశ నారాయణగారి సంకల్పం

ప్రజాపార్టీతో సహకారము

పాట్నా, జూన్ 17 రాబోయే ఎన్నికలయందు కాంగ్రెసును ఎదిరించి ఒక వైపున సోషలిస్టులు ఇంకొకవైపున ప్రజాపార్టీ నిలుపబడినయెడల మూడు భాగాలుగా ప్రజలు వోట్లు విభాగం కావలసివస్తుంది. అలా జరుగకుండా, ఎన్నికల విషయములో మాత్రము సోషలిస్టులు ప్రజాపార్టీతో కలియవలెనని ఆలోచిస్తున్నారు. రాష్ట్ర శాసన సభలలోను, కేంద్ర శాసన సభలలోనుగల సభ్యత్వ స్థానాలలో సుమారు సగంవంతు అనగా 2 వేల సభ్యత్వ స్థానాలకు సోషలిస్టులు పోటీ చేస్తారు ఎన్నికల విషయములో సోషలిస్టు పార్టీ ఎవరితో కలియవలెనో నిర్ణయించుటకై జూను 21 తేదీ నుండి జూలై 1 వ తేదీ వరకు రాంచీలో సోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశము జరుగును వార్షిక సమావేశం సెప్టెంబరు మాసాంతమున జరుగును. జూలై 1 నుండి 4 వరకు సోషలిస్టుపార్టీ జనరలు కౌన్సిలు సమావేశమగును.

మద్రాసుకు శ్రీ రాజగోపాలాచారి రాక

మద్రాసు, జూన్ 18 భారత ప్రభుత్వ దేశాంగ శాఖామంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఈ రోజు అపరాహ్ణం 3-40 గంటలకు విమానంలో ఢిల్లీనుండి ఇక్కడికి చేరుకున్నారు.

మద్రాసు ప్రముఖమంత్రి శ్రీ సి. యన్. కుమారస్వామిరాజాగారు, ఇతర మంత్రులు, ఇతరులు విమానాశ్రయం వద్ద ఆయనకు స్వాగతమిచ్చారు

ఇప్పటి ఏర్పాట్ల ననుసరించి శ్రీ రాజగోపాలాచారిగారు ఈ నెల 21 తేదీని ఇక్కడినుండి ఉదకమండలం వెడతారని తెలుస్తున్నది. అక్కడినుండి జూలై 1 వ తేదీని ఆయన మద్రాసుకు తిరిగి వస్తారు బెంగుళూరులో జరిగే అఖిలాంధ్ర సంఘ సమావేశంలో పాల్గొనడానికై ఆయనఇక్కడి నుండి జూలై7వ తేదీని బెంగుళూరుకు వెళ్తారు.

శ్రీకాకుళంలో కాలేజి

ఆంధ్ర విశ్వవిద్యాలయ కమిషన్ పరిశీలన

శ్రీకాకుళం, జూన్ 16. ఇక్కడ జూలై 1 నుండి ప్రారంభింపదలచిన కాలేజి విషయంలో పరిశీలనను జరుప ఆంధ్ర విశ్వవిద్యాలయ కమిషన్‌వారు నేడిక్కడకు వచ్చారు సిండికేటు సభ్యుడు కె. వెంకటరమణయ్య, కె. కె దాసు, బి. ముత్తుస్వామిగార్లు కమిషన్ సభ్యులుగా యిక్కడకు విచ్చేశారు.

పురమందిర పాలకవర్గంవారు కాలేజి తాత్కాలిక వుపయోగానికి యిచ్చిన పురమందిరాన్ని పరిశీలించారు తదనంతరము శాశ్వత భవన నిర్మాణం జరుగుతున్న 34 ఎకరాల స్థలాన్ని చూచి వచ్చారు

కాలేజి కమిటీవారు కమిషన్ సభ్యులగౌరవార్థం అల్పాహారవిందు చేశారు కమిటీ కార్యదర్శి బలిజేపల్లి వెంకటేశ్వరరావుగారు యీ పట్టణ పూర్వ చరిత్రను వివరిస్తూ ఒక నివేదికను సమర్పించారు కమిషన్‌కు నాయకత్వం వహించిన వెంకటరమణయ్యగారు యిక్కడ స్థాపించబోయే కళాశాల అభివృద్ధిలోకి రాకలదన్నారు ప్రస్తుతానికి పురమందిరం కాలేజి స్థాపనకు వుపయుక్తంగా వున్నదన్నారు ఇక్కడ స్థాపించబోయే కళాశాల కేవలం ఆర్టు కోర్సులలో కానీ, సైన్సు కోర్సులలో కానీ ఏర్పాటు చేయవచ్చునని శ్రీ సంజీవరెడ్డిగారు హెచ్చరించారు. చేరుకున్నవారికి చేసుకున్నంత ఫలితము అనుభవించవలసి వస్తుందన్నారు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుఎన్నికలసంఘము విశాఖపట్నం పట్టణ నియోజకవర్గమునకు వచ్చిన దరఖాస్తులనుండి అభ్యర్థిని నిర్ణయించే అధికారమును నాకిచ్చారు రెండుమూడు రోజుల్లో అభ్యర్థిని నిర్ణయించి ప్రకటించెదనని శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు.

శ్రీ వెంకటరావుగారి సూచన

"నేను అభ్యర్థిని నిర్ణయించి ప్రకటించేలోగా శ్రీ విశ్వనాథంగారు కాంగ్రెసు కార్యదర్శి చేసిన సూచనను అంగీకరించి కాంగ్రెసును బలపరచి కాంగ్రెసులో ఓటు చేస్తామని హామీ ఇచ్చిన వారి అభ్యర్థిత్వము నాకు అంగీకారమే" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు చెప్పారు

"ఏమైనా మేము నిర్ణయించే కాంగ్రెసు అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెల్చి తీరతాడని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు అన్నారు.

శ్రీ నీలం సంజీవరెడ్డిగారు

మదరాసు, జూన్ 18 ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఈ నెల 21 తేదీన విజయవాడవెళ్లి 25 తేదీన మదరాసుకు తిరిగి వస్తారు.

మద్రాసు వస్త్రవ్యాపారుల సంఘ సర్వసభ్య సమావేశం

మద్రాసు, జూన్ 17: మద్రాసు వస్త్రవ్యాపారులసంఘ సప్తమ వార్షిక సమావేశం, యీ 11 వ తేదీన యం. ఎ. బాద్షాగారి అధ్యక్షతన సంఘ కార్యాలయ ఆవరణలో జరిగింది వార్షిక నివేదిక 1950-51 సం॥ రపు జమాఖర్చు లెక్కలు సర్వసభ్య సమావేశంలో ఆమోదించబడినది అధ్యక్షుని ప్రసంగం అనంతరం 1951-52 సం॥ రపు నూతన కార్యవర్గమునకు యం. ఎ. బాద్షాగారు అధ్యక్షులుగను పెరియస్వామి నాదారుగారు ఉపాధ్యక్షులుగను ఎ. యం. యం. మహమ్మద్ ఇబ్రహీం కాథర్, యస్. వి. పద్మనాభ చెట్టిగారలు కార్యదర్శులుగను, వెంగయ్య చెట్టి, చి. వనుశ్శివాయం, యస్. ఆర్. కన్నయ్య పి. కె. అబ్దుల్ రహీం, యస్. పార్థసారథి, సి. వెంకట్రామనుజులు చెట్టి వి. పార్థసారథి, డి. వి. వరదాచులు చెట్టి, ఎ. యం. యస్. మహమ్మద్, పరీఫ్‌గారలు సభ్యులుగాను ఎన్నికైనారు

హిందూ మహాసభ

మదరాసు హిందూ యువకమహాసభ ఆదివారం మెమోరియలుహాలులో జరిగింది జి. తిమ్మప్పగారు పతాకోత్సవం జరిపేరు ఎం. వి. గణపతిగారు ప్రారంభోత్సవం జరిపారు. శివానంద దేవరుగారు, తమ అధ్యక్షోపన్యాసంలో యువకులంతా ఐకమత్యంతో నుండి ఎన్నికలలో హిందూమహాసభ అభ్యర్థులకు ఓటు చేయాలని హెచ్చరించారు.

కాశ్మీరును హిందూదేశంలో నొకభాగం చేసి అఖండ హిందూస్తాను స్థాపించాలని, 20-25 సం॥ మధ్యవయస్కులగు యువకులందరికి సైనికశిక్షణ విధిగా యివ్వాలని, కొచినులో వారాదశి పాఠశాలలు స్థాపించాలని, హిందు మత సంస్థలకు చెందిన చట్టాలన్నింటికి హిందూ మహాసభ ఆమోదం పొందాలని ప్రభుత్వానికి సూచిస్తూ తీర్మానించారు. హిందూ సభా నాయకులను సత్కరించారు, దయానంద సరస్వతి, గోల్వాల్కరు పటములను ఆవిష్కరించేరు

కీ॥ శే॥ కొల్లి సత్యనారాయణదొరిగారు

గుంటూరులో న్యాయవాదిగా వుంటున్న కొల్లి సత్యనారాయణదొరిగారు (54) ఈ 17 రాత్రి మద్రాసులో తమ మేనల్లుడు జార్ల వెంకటేశ్వరరావుగారి యింట హృద్రోగం వల్ల మరణించారు. వీరికి 4 గురు కుమార్తెలు 4 గురు కుమారులు వున్నారు.

ప్రవదా వ్యాఖ్యాన విమర్శలు

లండన్, జూన్ 17: వాషింగ్టన్ ఆదేశానుసారం పశ్చిమజర్మనీ ఛాన్సెలరు కొన్రాడ్ అడెనార్ ఇటలీ ప్రభుత్వ నాయకులూ రోములో జరుపుతున్న సంప్రతింపులు విఫలమై తిరుతాయని ప్రవదా ఈ వేళ జోస్యం చెప్పింది.

పారిస్‌లో జరుపుతున్న విదేశాంగ మంత్రుల ప్రతినిధుల సమావేశంలో ప్రతిష్టంభన ఏర్పడిందనీ, పాశ్చాత్యరాజ్యాలు పంపిన కొత్త లేఖవల్ల పరిస్థితులు రవ్వంతకూడా మార్పులేదనీ ప్రవదా వ్రాసింది

బొంబాయి పెండి బంగారు మార్కెట్

బొంబాయి, జూన్ 18. నేటి మధ్యాహ్నం 2 గం॥కు బొంబాయి పండి బంగారు మార్కెట్ ధరలు: పండి (100 తు) రు 205-12-0, బంగారం (తు 1 కి) రు 116-14-0, పావు తు 1 కి రు 79-13-0.

సంపాదకునకు లేఖలు

ఆంధ్ర మెట్రిక్ పరీక్ష ఫలితాలు

ఆర్యా, ఈ ఏడాది ఆంధ్ర విశ్వవిద్యాలయంవారి మెట్రిక్ పరీక్షా ఫలితాలు ప్రతివారిని కలవర పరుస్తున్నాయి నిజానికు 88% ఉత్తీర్ణులైనారు ఈ ఏడాది 21% ఇంతతక్కువ శాతము ఏ సంవత్సరమూ, ఏ విశ్వవిద్యాలయ పరీక్షలోనూ రాలేదు మెట్రిక్ పరీక్షకు మిగిలిన అన్ని విశ్వవిద్యాలయాల కంటే రెండు మూడు రెట్లు ఎక్కువ రుసుము వసూలు చేస్తున్న ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు వీలైనంతే తక్కువ మందినే పరీక్షలలో ఉత్తీర్ణులు కానిస్తున్నారు. విశ్వవిద్యాలయాధికారులు ఈ అన్యాయాన్ని గుర్తించి త్వరలోనే మరి కొంతమందిని వుత్తీర్ణులుగా ప్రకటిస్తూ ఒక సప్లిమెంటరీ జాబితాను అందచేయ గలందులకు ప్రార్థిస్తున్నాను.

గుంటూరు ఆర్. కృష్ణమూర్తి శాస్త్రి

ఆంధ్ర టుటోరియల్ ఉపాధ్యాయుల సంఘ కార్యదర్శి

ఆర్యా, ఇంతవల ప్రకటింపబడ్డ ఆంధ్ర విశ్వవిద్యాలయ మెట్రిక్ పరీక్షా ఫలితాలను బట్టి చూచినంతమాత్రంచేతనే ఉత్తీర్ణులైన వారిసంఖ్య ఎంత తక్కువశాతంలో వున్నదో అర్థమౌతోంది వీరిచ్చిన పరీక్షా పత్రాలే సిలబస్‌కుమించి వున్నవనే విషయం ప్రతివారూ గుర్తించినదే ఈ విషయాన్ని సమాధాన పత్రాలను అందనాచేసేటప్పుడైనా దృష్టి యందుంచుకొని, కొంత సానుభూతితో విలువ కట్టవలసి యున్నది విశ్వవిద్యాలయాధికారులు అట్లుచేయక అత్యల్ప సంఖ్యాకులనుమాత్రం ఉత్తీర్ణులుగాచేసి ఒక జాబితా ప్రకటించారు ఇందువల్ల ఎంతమందియువకులకు నిరాశ, నిస్పృహ భావాలు పొడసూపి, ఎంతటి పరిణామాలకు అవి దారితీయగలవో గుర్తించలేదు సమాధాన పత్రాలను పునర్విమర్శించి మరొక జాబితా ప్రకటించ వలసిందిగా అధికారులను కోరుతున్నాను

గుంటూరు. జి. వి. పున్నయ్యశాస్త్రి

ఆర్యా, ఈ ఏడాదికి ఆంధ్ర మెట్రిక్ పరీక్షకు దాదాపు 8 వేల మంది హాజరైతే ఉత్తీర్ణులైనవారు చాలా తక్కువమంది ఈమాదిరి ఫలితాలు యింతవరకు ఎన్నడూ వినవైనా లేదు లెక్కల పరీక్షాపత్రం వి. ఏ. చదివే వారికికూడా అర్థంకాని భాషనుపయోగించి, సిలబసులో లేవి ఏవో లెక్కలు నిర్మించారు. ఈ మాదిరి పరీక్షాపత్రాలను ఆధారంగా తీసుకొని విద్యార్థుల సమర్థత అంచనా కట్

రాష్ట్రవార్తలు

చిత్తూరు

ఇచ్చట ॥ శ్రీ॥ కణ్ణా అనుబాలుని స్మారక చిహ్నంగా యేర్పాటైన ౯ సం॥ ములు నిర్వహింప బడుచున్న హైస్కూలు భవనములకు గాను డబ్బు సేకరించే నిమిత్తం యీ 11 వ తేదీ సాయంత్రం సురుసాధ్య టాకీస్ హోటలో మంత్రి గోపాలరెడ్డిగారి అధ్యక్షతను వైజయంతీమాల భరతనాట్య ప్రదర్శన జరిగినది దాదాపు 30 వేల రూ॥ లు వసూలైనట్లు తెలియవచ్చింది రావుబహదూర్ సురవప్ప నాయుడుగారు హైస్కూలు కమిటీతరఫున గోపాలరెడ్డి గారికి, వైజయంతీమాలకు వందనము లర్పించారు

వెంకటగిరి

ఆహార ధాన్యాల టోకు వ్యాపారస్థుడైన కె సుబ్బన్నగారి తాలూకు 30 బస్తాల రాగులను, వి రాధాకృష్ణయ్యగారి తాలూకు 50 బస్తాల జొన్నలను చిల్లర వ్యాపారస్థుల ద్వారా, తాలూకా సప్లయిఆఫీసరు రాయల్ లక్ష్మీనారాయణగారు ప్రజలకు పంపిణీ చేయించారు (స్వ వి)

ఈ పట్టణ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం, కె కుణ్ణుగం (ఎం ఎల్. ఎ) గారి అధ్యక్షతన యీనెల ౧౪ తేదీన జరిగినది ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైన నీలం సంజీవరెడ్డిగారిని అభినందిస్తూ వారిని యీ పట్టణమునకు ఆహ్వానించి సన్మానించవలెనని తీర్మానించారు ప్రజలంతా కాంగ్రెస్‌నే బలపర్చాలని విజ్ఞప్తి చేశారు పట్టణంలో దొంగతనాలు, దొంగసారాబట్టీలు, పేకాటలు, తాగుబోతుల అల్లరులు వీటియెడపోలీసులు యెక్కువ శ్రద్ధ వహించి అరికట్టాలని హెచ్చరిస్తు మరో తీర్మానం చేశారు ఆహార ధాన్యాలను బాహిరం వారం అన్ని రోజులకు పరిపోయేటట్లు సప్లయి చేయాలని అధికారులను అర్థించారు (స్వ వి)

ముత్తుకూరు

చిత్తూరుజిల్లా కలెక్టర్ సి రామచంద్రన్ అధ్యక్షతను రైతులకు ఎరువులపోటీలో బహుమతినియ్యుటకు యిటీవల యీ గ్రామమున బహిరంగసభ జరిగినది సభలో రైతులు హరిజనులు పాల్గొన్నారు ఎరువులబిలువను గురించి జిల్లా వ్యవసాయశాఖాధికారి వి రామారావుగారు ప్రసంగించారు బీదతరగతి ప్రజలకు, ఎరువులను తయారుచేయడం, కుటీరపరిశ్రమగా చేసుకోవాలన్నారు కలెక్టర్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయం లో యెదుర్కొనే సమస్యలు యిబ్బందులను చూచి ధైర్యం కోల్పోవద్దని యీ ఏడు పశకాలంలో వర్షాలు కురిసే సూచన కనిపిస్తున్నదని అన్నారు గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కామ్యుల్ గారి వందనాలతో సభ ముగిసింది.

నెల్లూరు

స్థానిక కోఆపరేటివ్ స్టోర్సు సర్వసభ్య సమావేశం డా॥ సావిత్రీబాయి వాగనగౌడు గారి అధ్యక్షతను ఇటీవల జరిగింది. 1951-52 బడ్జెటును ఆమోదించారు.

ఈ 11 వ జరిగిన ఫారెస్టు పంచాయతీ ఎన్నికలలో అధ్యక్షుడుగా గాడ్రి ధర్మలింగప్పగారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

మార్కాపురం

పౌతిక డ్రామాల పూరాయి యింటిలో ఉన్న కారణమున యిటీవల కామ్యూలు అనుమతికి మద్యపాన నిషేధచట్టము ప్రకారం గిద్దలూరు స్టేషనరీ సబ్ మాజిస్ట్రేటుగా 3 వారముల కైదు శిక్షవిధింపగా, స్థానిక సబ్ డివిజనల్ మాజిస్ట్రేటు యం. కాస్కరరావు శాస్త్రిగారు అప్పీలుపై, ముద్దాయిలు నిర్దోషులు అని తీర్పు చెప్పి వదలివేసిరి.

కొండినాయకిన హళ్ళి

ఈగ్రామమున ప్రాథమిక పాఠశాల భవనమున, జిల్లాబోర్డువారు కట్టించుటకు గాను, గ్రామప్రజలు తమతరఫున 3 వేల రూ॥ లను జిల్లాబోర్డు అధ్యక్షులగు వై మహాబలేశ్వరరావుగారికి యిచ్చారు.

అనంతపురం

కాపస్. రఘవాచార్యులుగారి అధ్యక్షతను ఈ 11 వ ఇక్కడ జరిగిన సమావేశంలో జిల్లాప్రజాపార్టీని స్థాపించాలనే నిర్ణయం జరిగింది పార్టీ సమావేశానంతరం సభ్యులను చేర్చుకోవటం, కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిపించవచ్చునని తీర్మానించుకొన్నారు సభలో పప్పూరి రామాచార్యులు, పి జి కొండప్పశెట్టి, ఎ వాగాయణప్ప, డి అళ్ళద్దప్ప, డా॥ వెంకటస్వామి, మహమ్మద్ ఆలీ, చల్లాసుబ్బరాయుడు కె వి శ్రీనివాసరెడ్డి, బి కె రమణప్పశెట్టి, మంత్రి జారాయణరెడ్డిగార్లు పాల్గొన్నారు

బద్వేలి

సేవాసంఘమువారు ఈ 8 వ సమావేశమై జంతుబలి నిషేధ శాసనముపట్ల తమ హర్షాన్ని తెలిబుచ్చారు అష్టావధాని చంద్రశేఖరశర్మగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభను హెచ్ దేవదాస కవిశేఖరుగారు ప్రారంభించారు ఎస్ బ్రహ్మయ్య, ఎస్ కమాల్ సాహెబ్, వి చిదానందంగార్లు తదితరులు ఉపన్యసించారు అధ్యక్షోపన్యాసా నంతరము సేవాసంఘ ప్రధాన కార్యదర్శి ఎం వేంకటస్వామి గుప్తగారి వందనాలతో సభ ముగిసింది

తాడిపత్రిలో బట్టల దొంగవ్యాపారి అరెస్టు

తాడిపత్రి, జూన్ 15 నిన్న సాయంకాలం సి ఐ డి. శాఖ ఉద్యోగులు యీ పూరిలోని ఒక పెద్ద గుడ్డలఅంగడిలో దొంగ వ్యాపారం జరుగుతుండగా పట్టుకొన్నారు 80 తానుల పైను, తువ్వాళ్లు వగైరా మిల్లు బట్టలు సుమారు రు. 3 వేల కిమ్మతులవానిని అధికారులు స్వాధీనం చేసుకొని, అంగడి యజమానిని అరెస్టుచేశారు. తిరవాతి అతనిని జామీనుపై వదలిపెట్టారు.

తిరుత్తణిలో తిండిగింజలకు కరువు

తిరుత్తణి, జూన్ 18 ఈప్రాంతాలలో రిలీఫు పనులు, చౌకధరల డిపోలలోబియ్యం దొరకటం లేదు అక్రమ వ్యాపారుల ఆశకు తగినంత వెలలు యిచ్చి తిండిగింజలు కొనలేక ప్రజలు బాధపడుతున్నారు. స్వ వి. వారు.

ఎన్నికల సంఘంలో పని చేయ స్వామి రామానంద తీర్థని రాకరణ

టాండన్‌గారికి సందేశం

హైదరాబాద్, జూన్ 17. హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘ సభ్యుడుగా ఎన్నిక అయిన స్వామి రామానందతీర్థగారు తాను ఆ పదవిని స్వీకరించటానికి ఇష్టపడటంలేదని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు టాండన్‌గారికి తెలియజేస్తూ ఒక తంతివార్తను పంపారు

8 మంది సభ్యులుగల ఎన్నికల సంఘంలో రామానందతీర్థగారిని చేర్చుకొనటానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు బిందూ, ఆంధ్రప్రాంతి కాంగ్రెసు సంఘాధ్యక్షుడు కొండా వెంకటరంగారెడ్డిగార్లు టాండన్ గారూ, కాంగ్రెసు కార్యదర్శులూ చేసిన సూచనమీద అంగీకరించారు ఈ ఏర్పాటును అఖిల హైదరాబాద్ కాంగ్రెసు సంఘం నికారాబాద్ సమావేశంలో ఆమోదించినది

హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెసుసంఘం తాత్కాలిక సంఘ మయినందువల్ల ఎన్నికల సంఘానికి ఏకగ్రీవంగా 8 మంది పేర్లను సూచించవలసినదని టాండన్‌గారు ఆదేశించారు కాని ఏకగ్రీవంగా సూచన జరగలేదు (స్వ వి)

హైదరాబాదుకు జనరల్ కరియప్పగారి రాక

సంస్థానంలో మూడురోజుల పర్యటన

హైదరాబాదు, జూన్ 17 భారతి సైన్యాధిపతి జనరల్ కె ఎం కరియప్పగారు నేడు ప్రత్యేక విమానంలో యిక్కడకు వచ్చారు వారిని విమానాశ్రయంవద్ద పరిపరాశాఖ మంత్రి వినాయకరావ్ విద్యాలంకార్, లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్రసింగ్‌జీ, సంస్థాన ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎల్ జి రాజ్ వాజేగార్లు తదితర అధికార అనధికార ప్రముఖులు కలుసుకొని స్వాగతమిచ్చారు. కరియప్పగారు ముఖ్యమంత్రి ఎం కె వెల్లోడిగారి అతిథిగా వుంటారు

పి టి ఐ. విలేఖరితో ప్రసంగించే సందర్భంలో యీమూడురోజుల తమపర్యటనలో తెలంగాణా కల్లోలిత ప్రాంతాలలో పోలీసు శాఖవారితో సైన్యాధికారులు ఎంతగానహకరిస్తున్నదీ పరిశీలించగలమని, కరియప్పగారు అన్నారు. నేటి సాయంకాలం కరియప్పగారు రాజాప్రముఖ్ సైజాంగారిని సందర్శించారు

హైదరాబాదు మాజీ సైనికుల పునరావాసం విషయంలో ఆర్మీ హెడ్ క్వార్టర్స్ వారు తాము చేయగలిగినదంతా చేస్తూనే వున్నారనీ, అయినప్పటికీ యిది ముఖ్యంగా హైదరాబాదు రాష్ట్రానికి సంబంధించిన సమస్యగానే పరిగణించవలసి వుంటుందనీ కరియప్పగారు అన్నారు

నైజాంకరియప్ప సమావేశం

హైదరాబాదు, జూన్ 17 భారత సైన్యాధిపతి జనరల్ కె ఎం. కరియప్పగారు నేటి సాయంకాలం నైజాం ప్రభువును వారి అంతఃపురంలో కలుసుకొని సుమారు అరగంటసేపు వారితో గడిపారు. అంతఃపురంలో నుండి బయటకు వచ్చిన వెంటనే పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ నైజాం ప్రభువు పూర్తి ఆరోగ్యం పొందివున్నట్లు కనిపిస్తున్నారనీ, ఈ స్థితిలో ప్రభువును చూడగలిగినందుకు తాము సంతోషిస్తున్నామనీ జనరల్ కరియప్పగారు అన్నారు.

తదనంతరం పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ పి కె. మోనప్పగారితో కరియప్పగారు 50 నిముషాలసేపు సంప్రదింపులు జరిపారు

లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్రసింగ్‌జీగారు తదితరు వున్నత సైనికాధికారులు పాల్గొన్న సమావేశానికి జనరల్ కరియప్పగారు అధ్యక్షతవహించారు. ఈ సమావేశంలో నిత్యవ్యవహారాలకు సంబంధించిన విషయాలపై మాత్రమే చర్చలు జరిగాయనీ, ఈ ప్రాంతంలోఎక్కడెక్కడ పటాలాలను వుంచిందీ, పౌరికి పౌరశాఖాధికారులకుగల సాన్నిహిత్యం మొదలైన అంశాలనుగూర్చిన వివరాలు భారత సైన్యాధిపతికి ఎరుకపరచినట్లు తెలుస్తున్నది (స్వ వి)

హైదరాబాదు తంతి తపాలాశాఖ ఉద్యోగుల సమావేశం

హైదరాబాద్, జూన్ 18 హైదరాబాదు సర్కిల్‌లో తంతి తపాలాశాఖ కార్యక్రమంలో ఏర్పడ్డ లోటుపాట్లకు గల కారణాలను అన్వేషించి, తన్నివారణ మార్గాలను సూచించేందుకుగాను ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించవలసినదిగా ఆ శాఖ అధికారులను కోరుతూ భారత తంతి తపాలాశాఖ ఉద్యోగుల సంఘం హైదరాబాదు శాఖవారు నేడొక తీర్మానం చేశారు స్థానికశాఖ సమావేశం డా॥ ఎం చెన్నారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది నిర్దిష్టమైన కార్యక్రమాన్ని నిర్ణయించుకోకుండానే పూర్వపు సంస్థాన తంతి తపాలా శాఖను ప్రస్తుతపు శాఖలో విలీనం చేసినందువల్ల, అభివృద్ధి ఏర్పడక పోగా, యీ శాఖ బలహీనపైందని సభవారు అభిప్రాయపడ్డారు

అనుభవం సంపాదించుకొన్న స్థానిక వుద్యోగులు వుండగా, పంజాబు సర్కిల్ నుండి వచ్చిన పరిజ్ఞానత్తవారికి యీ సర్కిలులో వుద్యోగాలు యిచ్చే చర్య డిపార్టుమెంటు నిబంధనలకు వ్యతిరేకమైనట్లయినదని సభవారు చేసిన తీర్మానంలో పేర్కొన్నారు. ఇక్కడ ఇట్టి చర్యవలన క్రింది వుద్యోగులలో వున్నవారికి పైకి హోదాలు పొందే అవకాశం తిరస్కరించినట్లవుతున్నదన్నారు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారికి కూడా వుద్యోగాలు యిస్తున్నామని అధికారుల అనటం సంస్థాన ప్రభుత్వం, కేంద్రప్రభుత్వాలు వుద్యోగుల నియామకంలో పాటించే సూత్రాలకు విభిన్నమైనదని తెలియచేశారు

సూచన కార్యవర్గ అధ్యక్షుడుగా డా॥ ఎం చెన్నారెడ్డి, వుపాధ్యక్షుడుగా వి. కె చారి, కార్యదర్శిగా టి కె. విజయరాఘవన్, నిర్వాహక కార్యదర్శిగా జి అనందంగార్లను ఎన్నుకున్నారు పూర్వ అధ్యక్షుడు హరిశ్చంద్ర హెడా, ఎ వి రాజేశ్వరరావుగార్లను గౌరవ సభ్యులుగా చేర్చుకున్నారు. (స్వ వి)

హైద్రాబాద్ కాంగ్రెస్ ఎన్నికల సంఘ నిర్మాణం

కాంగ్రెసు అధ్యక్షునితో సంప్రదించే సూచన

హైదరాబాదు, జూన్ 17 నికారాబాదు సమావేశంలో అఖిల హైదరాబాదు కాంగ్రెసుసంఘం ఎన్నికలసంఘ నియామకాన్ని గూర్చి చేసిన తీర్మానానికి హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు తాత్కాలిక సంఘం ఎంతమాత్రం కట్టుబడి వుండవలసిన అవసరం లేదని తాత్కాలిక సంఘానికి చెందిన ఒకరు ఆంధ్రపత్రిక విలేఖరితో అన్నారు ఇందుకు కారణం, తాత్కాలికసంఘం అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు టాండన్ గారు పృష్ఠించినదై వుండటమే నన్నారు అయినప్పటికీ ఎన్నికోబ్డ సంఘంఅయిన అఖిల హైదరాబాదు కాంగ్రెసు సంఘంవంటి ఒక సంఘంచేసిన తీర్మానంకనుక, ఆ సంఘానికి కూడా అధ్యక్షుడు తాత్కాలిక సంఘానికి అధ్యక్షులైనవారే కనుక తాత్కాలికసంఘం వారు ఈ తీర్మానాన్ని గౌరవించవలసివుంటుందన్నారు ఎన్నికలసంఘం నియామకంలో సభ్యుల ఏకాభిప్రాయం అవసరమని వాదించినవారికి ఈ తీర్మానంవల్ల బలం చేకూరగలదన్నారు

అఖిలభారత కాంగ్రెసు సంఘానికి అనుబంధసంస్థగా వ్యవహరించాలని సంస్థాన కాంగ్రెసు ఏతుణాన తీర్మానించుకొన్నదో, ఆ తుణాన ఒక్క అధ్యక్షుడు వినా మిగిలిన సంస్థ అంతా రద్దయి పోయినట్లేననీ, అఖిల హైదరాబాద్ కాంగ్రెసుకమిటీని సమావేశపరచి వారిచే ఆతీర్మానాన్ని ఆమోదింపచేసే అధికారం అధ్యక్షునికి దత్తమయిందనీ తాత్కాలిక సంఘ ప్రతినిధి అన్నారు అఖిల హైదరాబాద్ కాంగ్రెసు సంఘంవారి ఆమోదం లాంఛనప్రాయమే కనుక, ఆ కార్యవర్గ సభ్యులేకాక మరి కొంతమందికూడా అదనంగా వచ్చిచేరిన తాత్కాలిక సంఘ కార్యవర్గంవారు పనిచేయ వారంభించారనీ, ఈలోగానే అనుబంధ తీర్మానాన్ని ఆమోదించే ప్రత్యేక వుద్దేశంతోనే జరిగిన అఖిల హైదరాబాదు సంస్థానకాంగ్రెసు సమావేశంలో మొట్టమొదట ఎన్నికల సంఘ నియామకాన్ని మెజారిటీ ఆమోదించిందనీ, తదనంతరం అఖిలభారత కాంగ్రెసుతో సంస్థాన కాంగ్రెసును విలీనంచేసే విషయం ఆమోదించటం జరిగిందనీ తెలియచేశారు దీనివల్ల అధ్యక్షునితోసహా అఖిల హైదరాబాద్ కాంగ్రెసుసంఘం రద్దయి పోవటం జరిగిందన్నారు ఈ పరిస్థితులన్నీ కాంగ్రెసు అధ్యక్షుడు టాండన్‌గారికి తెలియచేసి, ఎన్నికల సంఘ నియామకం విషయంలో ఆయన అభిప్రాయాలను, ఆదేశాలను కోరడం జరుగుతుందని తాత్కాలిక కార్యవర్గ ప్రతినిధి అన్నారు (స్వ వి)

తెలంగాణాలో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని కెప్టెన్ నంజప్ప ప్రకటన

మూర్యాపేట, జూన్ 12, "తెలంగాణాలో ప్రశాంతతి నెలకొన్నది అధికార, అనధికార వర్గాలు శాంతిని పేర్కొంటూ ప్రభుత్వంతో సహకరిస్తున్నవి" అని హైద్రాబాద్ ప్రభుత్వ స్పెషల్ కమిషనర్ కెప్టెన్ నంజప్పగారు నిన్న "ఆంధ్రపత్రిక" విలేఖరిని కలుసుకున్నప్పుడు తెలిపారు

తరువాత కమ్యూనిస్టుపార్టీ, విధానంగూర్చి గూర్చి, కమ్యూనిస్టు పార్టీపై నిషేధంతొలగింపునుగూర్చి వారి అభిప్రాయాన్ని కోరగా ఆ విషయాలనుగూర్చి ప్రస్తుతం నేను యేమీ చెప్పలేనని అన్నారు.

డీటెన్యూల విడుదలగూర్చి ప్రశ్నించగా కేసులులేని ప్రతిరాజకీయ ఖైదీని విడుదలచేయబడునని సమాధానమిచ్చారు

స్థానికకాంగ్రెసు ప్రముఖులు నంజప్పగారితో రహస్యంగా దీర్ఘసంభాషణ జరిపారు బాపులుకయివ్వబడే తక్కాబీ అప్పులను, ముసీరిజర్వాయర్ కట్టడాలను హైస్కూల్ నిర్మాణకార్యక్రమ స్థితిగతులనుగురించిసంభాషించినట్లుగా తెలుస్తున్నది (స్వ వి)

హైదరాబాద్ వ్యవసాయాభివృద్ధికి 14 కొత్త ప్రాజెక్టులు

సర్వే పూర్తయినట్లు వార్త

హైదరాబాద్, జూన్ 17 రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి నిమిత్తం 14 మధ్యరకం ఇరిగేషన్ ప్రాజెక్టులను గురించి హైదరాబాద్ ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు అధికారవర్గాల తెలియవచ్చినది ఈ ప్రాజెక్టుల సర్వే మొదలయినవన్నీ పూర్తి అయినట్లూ, వీటికి 7 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడినట్లూ తెలుస్తున్నది

1950-51 లో సర్వే అయిన ప్రాజెక్టులలో ఈ కింద చెప్పబడినవికూడా ఉన్నవి (1) గోదావరి పోత్ బ్యాంకు కాలవమంచి 4 చిన్న కాలవలను తీసే పథకం ఈ చిన్న కాలవల మొత్తం పొడుగు 120 మైళ్లు (2) భీమానది ప్రాజక్టు దీనికింద 114 మైళ్ల పొడుగుగల కాలవ తవ్వబడుతుంది (3) పూర్ణా ప్రాజక్టు దీనికింద 78 మైళ్ల పొడుగుగల కాలవ తవ్వబడుతుంది

139 లక్షల 28 వేల ఖర్చుతో నిజాం సాగర్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీమును నిర్మించాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నది ఈ ప్రాజక్టు కింద ఒక విద్యుచ్ఛక్తి యంత్రం సప్లయి లైనును నెలకొల్పబడుతుంది

ప్లయివుడ్ పరిశ్రమకు అవకాశం

హైదరాబాద్ రాష్ట్రంలో ప్లయివుడ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తి అవకాశాలున్నవని అధికారవర్గాల తెలుస్తున్నది ప్లయివుడ్ ను తయారుచేయటానికీ, గేయాకు పెట్టెలను తయారుచేయటానికీ పనికివచ్చే అనేక రకాలకలప చాలా జిల్లాలలో బాగాదొరుకుతుందని తెలుస్తున్నది

ఈ పరిశ్రమను ప్రోత్సహించే నిమిత్తం 1951 చివరవరకూ ఈ పరిశ్రమకు రక్షణ సుంకాలద్వారా సహాయంచేయటానికి భారత ప్రభుత్వం నిశ్చయించినది (పి టి ఐ)

ప్రభుత్వ పడుకు కేంద్రాలు

ఖాదీ సమితి పరం?

సికింద్రాబాద్, జూన్ 17: ప్రభుత్వ పరిశ్రమలశాఖ ఆధ్వర్యాన నడుస్తున్న నూలు వడుకు కేంద్రాలన్నిటినీ ఖాదీసమితికి అప్పగించేటానికి హైదరాబాద్ ప్రభుత్వం ఒక పథకాన్ని ఆలోచిస్తున్నది ఖాదీపరిశ్రమకు గల ప్రాధాన్యతా దృష్ట్యా, దానికి కావలసిన నూలు క్రమంగా లభించేటట్లు చేసేందుకే ఈ చర్యనుగురించి ఆలోచించటం జరుగుతున్నది

సహకార సంస్థలపద్ధతిలో చెయ్యి సారి క్రాంతిక కేంద్రాలను నెలకొల్పవలెననీ, ఇందులో 25 శాతమంది పనిచేయవలెననీ ఒక పథకం వేయబడినది ఇది అమలు జరపటానికి ౧౫ సం॥ లు పడుతుంది

ఆహారధాన్యాల వ్యాపారానికి లైసెన్సులు

హైదరాబాద్, జూన్ 18: హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో కంట్రోలు చేయబడిన ఆహార ధాన్యాలవ్యాపారస్థులంతా జరుగుతున్న సంవత్సరానికి తమ లైసెన్సు మార్పించుకోవలెనని ఉత్తరువు చేయబడినది దరఖాస్తుదారులంతా తమ దరఖాస్తులతో పాటు పాత లైసెన్సులను జూన్ 30 తేదీలోగా అధికారులకు పంపుకోవలెను. హైదరాబాద్ నగరంలో రేషనింగ్ డిపార్టుమెంటు డైరెక్టరు (జాంబాగ్,) సికింద్రాబాద్‌లో రేషనింగ్ ఎసిస్టెంట్ డైరెక్టరు లైసెన్సులను ఇస్తారు

జూన్ 30 వ తేదీ తరవాత వచ్చిన దరఖాస్తులు పరిగణించబడవు.

పి. డబ్లియు డి కంట్రాక్టర్లకు కొత్త నిబంధనలు

హైదరాబాద్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు కంట్రాక్టర్ల లేబర్ రెస్యులేషన్సు అమలు జరపటానికీ, ఆ శాఖవారు ఉపయోగిస్తున్న కంట్రాక్టు ధారాలలో వ్యాయమయిన కూలీని ఇచ్చే విషయమై నిర్దేశిస్తున్న ఒక నియమాన్ని చేర్చటానికి హైదరాబాద్ ప్రభుత్వం అంగీకరించినది

'న్యాయమయిన కూలీ' సంబంధించిన కోజు వివరాలు జూన్ 14 వ తేదీనాటి హైదరాబాద్ ప్రభుత్వ గెజెట్‌లో ఇవ్వబడినవి

రాష్ట్రంలో సివిల్, క్రిమినల్ దావాలు

"ఈ సం॥ హైదరాబాద్ న్యాయస్థానాల్లో ప్రతిపాదించబడిన సివిల్, క్రిమినల్ దావాల సంఖ్య 1,82,518 కిందటి సంవత్సరం బాటిసంఖ్య 1,85,444. ఈ సం॥ తీర్చు చెప్పబడిన దావాలసంఖ్య 1,71,216. అంతకు ముందు 1,89,680

దావాలవల్ల ఈ సం॥ వచ్చిన ఆదాయం 21,76,785; ఖర్చు 48 66,500 కిందటి సం॥ ఆదాయం 14,59,580; ఖర్చు 45,51,922 రూపాయలు. అని న్యాయశాఖ నివేదిక తెలుపుతున్నది.

కళాశాల విద్యార్థుల గ్రామసేవ

సికింద్రాబాదు, జూన్ 16 అధికారులు ఏర్పరచిన సాంఘికసేవా విస్తరణ పథకం మేరకు గ్రామతీవితాన్ని పెంపొందింపజేయడానికై ఉస్మానియావిశ్వవిద్యాలయానికి చెందిన 80 మంది విద్యార్థులూ, ఉద్యోగులూ కలిసి ఇక్కడికి 16 మైళ్ల దూరంలో ఉన్న పామర్రేపేట గ్రామంలో ఎంతో ఉపయోగకరమైనపని పాధించారని వైస్ ఛాన్సలర్ నవాబాలీయావర్ జంగుగారు నేటిదినం జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పుకొచ్చారు.

విద్యార్థులు పాధించిన వివిధ పనులను నవాబాలీగారు పత్రికా ప్రతినిధులకు సవిస్తరంగా చూపెట్టారు. వచ్చే సంవత్సరంనుంచి ఇంకా కొంతమంది విద్యార్థులను చుట్టుపట్టు పల్లెలకు పంపుతామని కూడా చెప్పారు

పల్లెటూరి జీవితాన్ని బాగుపరిచే ఈఉద్యమంలో పదవ విద్యార్థులు పాల్గొంటిన పరిశోధనల ఫలితంగా 2500 మంది జనాభాగల ఆ గ్రామంపైకి ముగ్గురే ముగ్గురు ఋణబాధ లేనిదాన కనిపించినట్లు తెలిసింది.

అడ్‌హాక్ కమిటీలో శ్రీ రామాచారికి సభ్యత్వం

కాంగ్రెస్ అధ్యక్షుని నామినేషను

హైదరాబాదు, జూన్ 17 హైదరాబాదు ప్రదేశ్‌కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీలో ఒక సభ్యుడుగా కాంగ్రెసు అధ్యక్షులు జి రామాచారిగారిని నామినేట్ చేశారు

రామాచారిగారు కొంతకాలం పాటు లాయకాలీ మంత్రివర్గంలో ఒక సభ్యుడుగా ఉండినవారు కాని, ఆటుపిమ్మట, ఆమంత్రివర్గంవారు అవలంబిస్తూవచ్చిన విధానానికి అసమ్మతి చెంది తమ సభ్యత్వానికి రాజీనామా పెట్టినారు

షెడ్యూల్‌జాతుల విద్యార్థి వేతనాలు

ఇండియాప్రభుత్వ నిర్ణయం

సికింద్రాబాదు, జూన్ 17 షెడ్యూల్ జాతులవారికి స్కాలర్‌షిప్పులు (విద్యార్థి వేతనాలు) ఇచ్చేపద్ధతిని కొనసాగించడానికి ఇండియాప్రభుత్వపు విద్యామంత్రివర్గంవారు నిశ్చయించినట్లు హైదరాబాదు ప్రభుత్వపు పత్రికాప్రకటన ఒకటి తెలుపుతున్నది.

కుట్రనేరానికై కోర్టులో మరికొందరు

మాజీమంత్రుల హాజరు

సికింద్రాబాదు, జూన్ 17 సకర్షణీందులను తరిమివేసి హైదరాబాదు ముస్లిం ప్రజా బాహుళ్యంగల సంస్థానంగా స్థాపించడానికై కుట్ర పన్నినారనే నేరానికి లాయకాలీ మంత్రివర్గంలో రవాణాశాఖ పోలీసుమంత్రిగా ఉండిన అబ్దుల్ రహీమూ, మరి కొందరు ముద్దాయిలూ నిన్నటిదినం ప్రత్యేక న్యాయమూర్తి యెదుట హాజరైనారు లాయకాలీ మంత్రివర్గంలో మంత్రులుగా తామే పేమిచేసి ఉన్నప్పటికీ అదంతా ఉద్యోగధర్మంగా చేసినదేననీ, పైగా నిజాము గారి ఒప్పందలమీద, ఆయన సమ్మతితోనే తామావిధంగా నడవడం జరిగిందనీ ముద్దాయిలు చెప్పారు

మాజీమంత్రుల ఆరోగ్యం

సికింద్రాబాదు, జూన్ 17. "ప్రస్తుతం నిర్బంధంలో ఉంటూవున్న యిద్దరు మాజీ మంత్రుల ఆరోగ్యము చాలా క్షీణించిపోయింది వెంటనే తగిన జాగ్రత్త తీసుకొని, మంచి చికిత్స చేయిస్తేతప్ప వారి ఆరోగ్యం మరీ క్షీణించి పోతుంది" అని మాజీ ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ కల్నల్ వాఘ్రే గారు నేటిదినం హైదరాబాదు హైకోర్టులో న్యాయమూర్తులు శ్రీ ప్రకాశ్ పళనిస్వామి, సూర్యనారాయణ రావుగార్లయెదుట మాజీ మంత్రుల కేసులో సాక్ష్యమిస్తూ చెప్పారు వాఘ్రేగారు ఈ మధ్యనే ఆ మాజీ మంత్రులను పరీక్షచేసి యుండినారు. "ఇంతేకాదు, పరిసరాల మార్పుకూడా చాలా అవసరం ఇంతకంటే మంచిచోటుకు వారిని మార్చాలి" అనికూడా ఆయన సూచించారు

తెయిలు వైద్యాధికారులు చెప్పిన మందులు తీసుకోవడానికి ముద్దాయిలు సమ్మతి నిరాకరించారనీ, అందువల్లనే ఆరోగ్యం క్షీణించడానికి అవ్వదమేర్పడి ఉండవచ్చునని అడ్వొకేట్ జనరల్ రాజారామయ్యగారు చెప్పారు.

ముద్దాయిల విడుదలకు న్యాయమూర్తుల నిరాకరణ

హైదరాబాద్, జూన్ 18 మాజీమంత్రుల కేసులో ముద్దాయిలైన నవాబ్ ఫజల్ నవాజ్ జంగ్, అబ్దుల్ హమీద్ ఖానులు తమకు ఏర్పడ్డ అనారోగ్య కారణాలుగా వెంటనే విడుదల చేయవలసిందిగా కోరుతూ పెట్టుకొన్న బైలు - దరఖాస్తును హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచివారు నేడు త్రోసివేశారు

నవాబ్ ఫజల్ నవాజ్ జంగ్ పెట్టుకొన్న దరఖాస్తును త్రోసివేస్తూ అతనికి 'అనువైన' వాతావరణాన్ని కల్పించమని ప్రభుత్వానికి సూచించారు బైలు నిబంధనలకు భంగకరానివిధంగా అతనికి తనకవసరమైన వసతులు కల్పించుకొనేందు కైనా అనుమతించమని ప్రభుత్వాన్ని కోరారు

అబ్దుల్ హమీద్ ఖాన్‌కు కూడా తగినంతవరకు సదుపాయాలు ఏర్పరచ వలసిందిగా ప్రభుత్వానికి సూచనచేశారు.

గోమయంనుంచి గ్యాస్ ఉత్పత్తి

ఉస్మానియా విశ్వవిద్యాలయ పండితుల పరిశోధన ఫలితం

హైదరాబాదు, జూన్ 17 ఒకవిధమైన పులియే పెట్టు పద్ధతిమూలంగా గోమయంనుంచి వెలుతురివ్వడానికీ, వేడిమి కలిగించడానికీ వంట చెరకుగానూ పనికివచ్చే గ్యాసు తయారు చేయవచ్చునని ఉస్మానియా విశ్వవిద్యాలయం కాలూకు వ్యవసాయశాఖ అధికారులు నిరూపించారు

అటువంటి గ్యాసును తయారుచేసే చిన్న యంత్రం ఒకటి హుమీర్ పేట గ్రామంలో ప్రదర్శనార్థం ఉంచబడి ఉన్నది పదవ గ్రామంలో విశ్వ విద్యాలయానికి చెందిన కొందరు విద్యార్థులూ, అధ్యాపకులూ సాంఘికసేవ చేస్తున్నారు

వరంగల్లు జిల్లాలో పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు హత్య

వార్త అసత్యమని ప్రభుత్వాధికారుల అభిప్రాయం

సికింద్రాబాదు, జూన్ 17 ఈ 10 వ ఒక పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు మరి యిద్దరు పోలీసులను కమ్యూనిస్టులు హత్య చేసినట్లుగా 'డక్కన్ క్రానికల్' వరంగల్ విలేఖరి పంపిన వార్త అసత్యమనీ, నిరాధార మైనదనీ, అట్టివైనం తమకేమీ అందనేలేదనీ ప్రభుత్వాధికారులు అంటున్నారు

కర్తీ డ్యూటీలోవున్న యీ పోలీసు జట్టును కమ్యూనిస్టులు పెద్దగుంపుగా వచ్చి పట్టుకొన్నారనీ, చేతికర్రల పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు, కానిస్టేబుల్స్ కళ్లు ముందుగా పీకివేసి తిరువాతి వారు ముగ్గురినీ దారుణంగా హత్య చేశారనీ ఆ విలేఖరి తన వార్తలో పేర్కొన్నాడు.

BOTH AT REDUCED RATES.

Railway Regulator Pocket Watch, Shock-proof, Specially examined Gtd. 5 Yrs. Price 12/- Sup 14/- Redium Dial 16/

13 Size Swiss Made Wrist Watch. Gtd 3 Yrs. Chrome Case 18/- Superior with small second 20/- with centre sec 22/

PRIMA WATCH CO. Post Box No 983, Calcutta

FOR SALE

FOR ENGLISH

క్రీడా రంగం

ఇన్విటేషన్ ఫుట్‌బాల్ టూర్నమెంటు

మద్రాసు, జూన్ 18 ఎన్ బి ఎ ఎ గ్రౌండులో నిన్న సాయంకాలం జరిగిన ఇన్విటేషన్ ఫుట్‌బాల్ టూర్నమెంటు ఆటలో తిరుచి స్పోర్టింగు యంగ్‌స్టర్సు క్లబ్ జట్టు 5-0 స్కోరుతో పచ్చయప్పాస్ ఫుట్‌బాల్ క్లబ్ జట్టును ఓడించి, సెమిఫైనల్‌లో ప్రవేశించారు.

విల్లింగ్డన్ కప్ హాకీ

మద్రాసు, జూన్ 18 గత సాయంకాలం స్టేడియంలో జరిగిన విల్లింగ్డన్ కప్ హాకీ టూర్నమెంటు మొదటి రౌండు ఆటలో మౌంట్ యంగ్‌మెన్ క్లబ్ జట్టు 4-2 స్కోరుతో ఆటోమొబైల్స్ 'బి' జట్టును ఓడించారు.

వెస్టర్న్ ఇండియా బాడ్మింటన్

బొంబాయి, జూన్ 17; బొంబాయిలో జరుగుతున్న వెస్టర్న్ ఇండియా టూర్నమెంటు మెన్స్ డబుల్స్ సెమి ఫైనల్‌లో ఈరోజున ఎస్ గుహా, జి హెమ్మాడీలు 15-6, 10-15, 15-16 స్కోరులతో హెచ్ ఫెరేరా, బావందర్ హుసాన్‌లను ఓడించారు. రెండవ సెమి ఫైనల్‌లో బాలఉల్లాల్ డి జి మంగ్వేలు 15-2, 15-9 స్కోరులతో గురుప్రసాద్, దరంజిత్ లాల్ లను సులభంగా ఓడించారు.

వుమన్స్ సింగిల్స్ ఫైనల్‌లో శ్రీమతి ఎం లాట్వాలా 10-2, 11-17, 11-5 స్కోరులతో ఎస్ దేవధర్‌ను, శ్రీమతి ఎన్ జి పట్వర్ధన్ 11-2, 11-1 స్కోరుతో ఎస్ సి లూయిని ఓడించారు.

సి సి. ఐ బాడ్మింటన్

బొంబాయి, జూన్ 16. జూలై 2 వ తేదీ నుండి బొంబాయిలో జరిగే క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియా బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో సులయా ఛాంపియన్ వాంగ్ పెంగ్ సూన్ కూడా పాల్గొంటారు. ఆయన ఇక్కడికి జూన్ 29-వ తేదీని చేరుకుంటారు.

రేడియో

జూన్ 20 బుధవారం

విజయవాడ

ఉ॥ 7-0 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు (ఎ) వరకు 8-0 నుండి 8-15 వరకు ఆంగ్లమున వా॥

మ॥ 1 మద్రాసు (బి) వరకు 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 నుండి 2 వరకు తెలుగున వా॥ 4 నుండి 4-30 వరకు చిత్రవాణి (బి)

సా॥ 5 30 సంగీత సూర్యకాంతం- వీణ 6 ఆంగ్లమున వా॥ 6 10 సాంఘిక ప్రకటనలు వాతావరణము 6 20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6-30 గ్రామస్థుల కార్యక్రమము మద్రాసు (బి) వరకు 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమము మద్రాసు (బి) వరకు 7-30 సంగీతకచేరి 7-45 వింతమనుషులు- పనుయానికి గుక్తిరాయ ప్రసంగము ఎ అన్నమదాసు 8 ఎన్ పురుషోత్తమాచారి 8-20 సంగతి సూర్యకాంతం వీణ 8-45 ఎన్ పురుషోత్తమాచారి 9 ఆంగ్లమున వా॥ 9 15 నుండి 9 30 వరకు శ్రోతలు కోరినపాటలు (బి).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 0 స్వాగతము 7-15 తమిళమున వా॥ 7 30 కి శకుంతలమ్మ- వీణ 8 నుండి 8-15వరకు ఆంగ్లమున వా॥

మ॥ 12-30 ఎన్ రాజశేఖరం- వయోలిన్ 1 మహిళామండలి (తమిళమున) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 సినిమా సంగీతము (బి) 2 తమిళమున వా॥ 2-10 హిందీపాటలు (తమిళమున) 2-30 నుండి 2 45 వరకు గానమంజరి (బి) 4 మద్రాసు (బి) వరకు 4 30 నుండి 5 వరకు పాశ్చాత్యసంగీతము (బి)

సా॥5-30 బి ఎన్ పిళ్లారామకుమార్ 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణము. (ఆంగ్లమున) 6-20 రామా రావు 7 గీతమంజరి (బి) 7 15 తమిళమున వా॥ 7-30 జంత్రవిద్యోళనము 7 45 తమిళమున ప్రసంగము 8 కె శంకరి అమ్మాళ్ 8-30 వి కె జయరామన్ 9 ఆంగ్లమున వా॥ 9 15 వి అబ్దులన్ సైన్ బోర్డు ఇండియా ప్రసంగము- డాక్టర్ పెరియార్ ఎల్విన్ (స్టూ బి) 9-30 నుండి 10-30 వరకు మద్రాసు (బి) వరకు

మద్రాసు (బి)

ఉ॥ తెలుగునవా॥ 7-15 వంశై వెద్యనాథ భాగవతర్ (బి) 7-30 నుండి 8 15వరకు మద్రాసు (ఎ) వరకు.

మ॥ 12 కార్మికుల కార్యక్రమము 12 30 మద్రాసు (బి) వరకు 1 గీతమాలిక (బి) 1-30 మద్రాసు (ఎ) వరకు 1-40 సినిమా సంగీతము(బి) 1-50 తెలుగున వా॥ 2 గోపాలాచార్యులు-వీణవిద్వాంసుడు 2-10 హిందీ పాటలు 2-30 నుండి 2 45 వరకు మద్రాసు (ఎ) వరకు 4 ఎన్ ఎల్ గానసరస్వతి 4-30 నుండి 5 వరకు మద్రాసు (ఎ) వరకు.

సా॥ 5-30 మద్రాసు (ఎ) వరకు 6-20 సాయం సంగీతము (బి). 6-30 గ్రామస్థుల కార్యక్రమము అరి కాపాలోత్సవ ఉత్సవము ప్రభుత్వసహకారశాఖవారి ప్రసంగము జానపద గీతము విశేషాలమీటి ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగునవా॥ 7 15 గ్రామస్థుల కార్యక్రమము అన్నపూర్ణపిండు (శాకిబండము) పురాణ కాలక్షేపము 7-30 మద్రాసు (ఎ) వరకు 7 45 జానపద కర్ణాటకసంప్రదాయములు ప్రసంగము-కోలవెన్ను రామలింగేశ్వరరావు 8 కుడు వృద్ధు-నాటిక రచన-వి డి ప్రసాదరావు 8-30 మద్రాసు (ఎ) వరకు 9-30 తంబి కోట్లయి ఎస్ సాంబమూర్తి 10 నుండి 10 30 వరకు శాస్త్రీయ సంగీతము (బి)

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 నేటికార్యక్రమ సమీక్ష (హిందీలో) 7-20 మాంతి పద్మనాభరావు 7-50 శాస్త్రీయసంగీతము 8 ఆంగ్లమున వా॥ 8-15 పారంగి గులాం మహ్మద్ ఖాన్ 8 35 శకుంతలా మంజర్లి 8 50 పారంగి గులాం మహ్మద్ ఖాన్59 నుండి9 15వరకుఉర్దూలో వా॥

మ॥ 12-30 భజనమాలా (బి) 12-50 మహారాష్ట్రి మున వా॥ 1 దాక్రి (బి) 1-10 కథంబము (బి) 1-30 ఆంగ్లమున వా॥ 1 40 వేణువు(బి) 1-50నుండి 2 వరకు తెలుగున వా॥

సా॥ 5-30 పిల్లల కార్యక్రమము 6-0 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-20 శాస్త్రీయసంగీతము 6 35 పారంగి గులాం మహ్మద్ ఖాన్ 6 45 గ్రామసీమ 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-15 ప్రసంగము 8-30 ఆంగ్లమున కార్యక్రమము 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 నుండి 10 15 వరకు మీరుకోరిన పాటలు (బి)

క్రిక్కిరిసిన 16-వ వారము

జనతా టాకీస్‌లో (పల్లవరం)

సంసారం

ప్రజలు కోరినందున

రోజూ 8 ఆటలు మ 2, సా. 6, రా. 10 గం

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.

అమెరికా ప్రభుత్వ ఆర్థిక విధానం

మెకార్థర్ విమర్శ

పోర్టులవర్త్, జూన్ 17 అమెరికా ఆర్థిక అంతరంగిక విధానాలను విమర్శిస్తూ జనరల్ మెకార్థర్ నేడిచ్చిన ఒక ఉపన్యాసం ఇచ్చారు

అమెరికా ప్రభుత్వం ప్రజలను ప్రభుత్వానికి బానిసలను చేస్తున్నదని ఆయన ఈ విమర్శలో ఉద్ఘాటించారు.

ప్రభుత్వవర్గాలలో నైతికపతనం బాగా కన్పిస్తున్నదని, ప్రజలు, ప్రభుత్వం దానిని పరిహరించేటట్లు చూడాలని జనరల్ మెకార్థర్ కోరారు

"ట్రూమన్ వట్టిమాటల మనిషి"

సాల్ట్ లేక్ సిటీ జూన్ 16 "ట్రూమన్ వట్టి మాటల మనిషి గాని చేతల మనిషి కాదు ప్రచారం నడుస్తున్న ప్రస్తుత ప్రభుత్వం స్థానే యథార్థ దృష్టితో నడిచే మరో కొత్త ప్రభుత్వం రావాలి ప్రతిపక్షుల బలాన్ని ఎక్కువ చేసి చెప్పి అమెరికాను కొంచె పరచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి ఈ విధి ప్రచారానికి ప్రజలు మోసపోకూడదు" అని జనరల్ మెకార్థర్ ఈవేళ యిక్కడ ఉపన్యసిస్తూ హెచ్చరిక చేశాడు అమెరికన్ ప్రజలు మంచి నెడుగులను విడమర్చి చూసే శక్తి నుంచి అనుకొన్న దానిని సాధించి తీరాలనే ఆధ్యాత్మిక స్థైర్యమూ అలవర్చుకోవాలనీ, దురాక్రమణ దారులను ఏ పరిస్థితిలోను సంతృప్తి పరచ కూడదనీ, హెచ్చరిక చేశాడు

అట్లాంటిక్ సంధిరాజ్యాల నౌకా బలాధ్యక్షుడు

జనరల్ బ్రాడ్లీ వివరణ

వాషింగ్టన్, జూన్ 16 అట్లాంటిక్ సంధి రాజ్యాల నౌకాబలాధ్యక్షుడుగా అడ్మిరల్ విలియమ్ ఫెచ్‌టెలర్‌ను నియమించే విషయంపై అంతిమంగా ఒకంబడిక కుదర లేదని జనరల్ ఒమార్ బ్రాడ్లీ నేడు ప్రకటించారు

అమెరికన్, బ్రిటిష్, ఫ్రెంచి సైన్యాధికారులతో సంప్రతింపులు జరిపేనిమిత్తం ఆయన కొలదిరోజులక్రితం యూరపులో పర్యటించి తిరిగివచ్చారు. తన పర్యటనపై పత్రికావిలేఖరులు వేసిన ప్రశ్నలకు సమాధానంగా జనరల్ బ్రాడ్లీ ఇలా చెప్పారు.- "ఫ్రెంచి ఎన్నికలు సమాప్తమయ్యే పర్యంతం పశ్చిమ యూరపు రక్షణకు తియారైన ప్రణాళికలపై నిర్ణయం తీసుకొనడానికి వాయిదా వేయడమైనది"

"అడ్మిరల్ ఫెచ్‌టెలర్ నియామకాన్ని బ్రిటిష్ అధికారి సమర్థించినది"

"పశ్చిమ జర్మనీకి ఎంతసైన్యం ఉండాలనే విషయం కూడా ఇంకా నిర్ణయం కాలేదు"

తూర్పుపాకిస్తాన్ ప్రజల అసంతృప్తి

న్యూఢిల్లీ, జూన్ 15: పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వం సాగిస్తున్న నిరంకుశ పరిపాలన చూస్తున్న కొద్దీ వారిమీద తూర్పు పాకిస్తాన్ ప్రజలకు అసంతృప్తి అసహ్యమూ రెచ్చిపోతున్నాయనీ, తూర్పుపాకిస్తాన్‌ను స్వయం పరిపాలిత రాష్ట్రంగా చెయ్యాలనే వుద్దేశంతో రాష్ట్రంలో కొందరు వుద్యమంకూడా నెలకొనియాలని ఆలోచిస్తున్నారనీ, తూర్పు బెంగాలు అల్పసంఖ్యాకవర్గాల అధినేయకన్ కార్యదర్శి ఎస్ సుహారావు ఈవేళ యిక్కడ పత్రికా ప్రతినిధులు సమావేశంలో ప్రకటించారు తూర్పు పాకిస్తాన్‌లో సాగుతున్న దౌర్జన్యాలగురించి ప్రస్తావిస్తూ, ఇప్పటివరకు రమారమి 50 లక్షలమంది ముస్లిం పేరితులు అక్కడినుంచి ఇండియాకు పారిపోయి వచ్చారనీ, బలవన్మరణాంతరీకరణ భయం ఇంకా ఏమీ తగ్గలేదనీ, ఆయన చెప్పారు.

డాక్టర్ లోహియా అరెస్టు

జయప్రకాశ్ తీవ్ర విమర్శ

పాట్నా, జూన్ 17. డాక్టర్ రామమనోహర్ లోహియా అరెస్టును ఖండిస్తూ పోస్టిస్తు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయన్ ఈరోజున ఇలా ప్రకటించారు- "డాక్టర్ లోహియా వంటి మేధావిని ప్రముఖ రాజకీయ నాయకుని నిర్బంధంలో ఉంచడం ఏ ప్రభుత్వానికైనా తలవంపులు తెచ్చే విషయం.

"యూరపులో జరుగనున్న అంతర్జాతీయ సోషలిస్టు సమావేశంలో పాల్గొనే నిమిత్తం ఆయన ఈ నెలాఖరున ఇండియానుండి బయలుదేరవలసి ఉన్నది ప్రపంచ ప్రభుత్వ సంస్థ అమెరికా దర్శించవలసినదని ఆయనను అభ్యర్థించినది డాక్టర్ లోహియాను అరెస్టు చేసి కాంగ్రెసు ప్రభుత్వం ఆ అహ్వానాలకు తగిన సమాధానమిచ్చినది నెహ్రూ ప్రభుత్వము అనుసరిస్తున్న ప్రజా స్వామ్య స్వరూపం దీనితో బయటపడుతున్నది"

హెబియస్ కార్పస్ దరఖాస్తు

బెంగుళూరు, జూన్ 17 డాక్టర్ లోహియాను అరెస్టు చేసి, నిర్బంధంలో ఉంచడం అక్రమమని వాదిస్తూ, ఆయనను విడుదల చేయమని కోరుతూ మైసూరు హైకోర్టులో ఈరోజున ఒక హెబియస్ కార్పస్ దరఖాస్తు దాఖలు చేయడమైనది

సోషలిస్టు నాయకుడు శ్రీ రామానందమిశ్రా ఈరోజున విమానంలో ఇక్కడికి వచ్చారు బెంగుళూరు చేరుకొనగానే ఆయన మైసూరు ప్రభుత్వ హోమ్ శాఖామంత్రిని కలుసుకుని, కాగోడి రైతు సత్యాగ్రహము, డాక్టర్ లోహియా అరెస్టులపై ఆయనతో చర్చించారు

నేటిరాత్రి ఇక్కడినుండి కాగోరుకు బయలుదేరడానికి ఆయన మొదట నిశ్చయించుకున్నారు కాని, మైసూరు ప్రముఖ మంత్రి శ్రీ కెంగల్ హనుమంతయ్య కలుసుకొనడానికి శ్రీ మిశ్రా తన ప్రయాణానికి వాయిదా వేసుకున్నారు.

"భారతదేశ ముసల్మానులకు కాంగ్రెసే శరణ్యం"

షాఫీ మహమ్మదుగారి ఉద్బోధ

నాగపట్నం, జూన్ 17 తంజావూరుజిల్లా జాతీయముహమ్మదీయ మహాసభకు నాగపట్నంలో మద్రాసు నగర మాజీమేయర్ అయిన జనాబ్ యస్ ఏ షాఫీ మహమ్మదుగారు అధ్యక్షత వహించి యిలా చెప్పారు భారత యూనియను ప్రభుత్వంక్రింద ఉన్నటువంటి మహమ్మదీయులందరున్నూ కాంగ్రెసులో చేరవలెను కాంగ్రెసుకు విరోధులైనవారిని ప్రతిఘటించాలి మతాభిమాన సంబంధంలేని ఈ రాజ్యంలోని మహమ్మదీయుల వృద్ధిలోకి రావాలంటే కాంగ్రెసులో చేరడమే తరణోపాయం సార్వజనిక జీవితంగు హక్కుతో నూతన రాజ్యాంగ విధానము ననుసరించి మొదటిసారిగా దేశవ్యాప్తమైన ఎన్నికలు జరుగబోవుచున్నవి. ఈ సందర్భంలో అనేక కొత్తపార్టీలు తలయెత్తుచున్నవి. మనలను ఈ కొత్త పార్టీలలో చేరవలెనని కోరుచున్నవి యీ సభలో చేరిన మనము మహమ్మదీయులము మాత్రమే కాదు. భారతీయులమని కూడా గ్రహించవలెను భారతదేశం ఒక విశిష్టమతాభిమాన రాజ్యంకాదు కనుక మనము భారతీయులమనే భావంతోనే వ్యవహరించాలి కాని, అంతమాత్రముచేత స్వయం వ్యక్తిత్వం వదలకోవలెనని నా అభిప్రాయం కాదు మరొక ప్రపంచ సంగ్రామం సంభవించునేమో భయం అవరించిఉంది మన ప్రధానమంత్రి పండిత జవహర్‌లాలు నెహ్రూగారు అంతర్జాతీయ వ్యవహారములలో మనకు పరిణామత్రోవ చూపిస్తున్నారు. నేటి పురుషాంతరము వారికి ఆయన మార్గదర్శకుడు. అంతేకాదు ప్రపంచానికంతటికి ఆయన గాంధి మహాత్ముని పదుపదేశ ప్రవర్తకుడు. ఇండోనీషియాలో పండిత నెహ్రూపేరు ప్రసిద్ధమైనది. నేటి కాంగ్రెసుప్రభుత్వం బాగా అధ్వాన్నంగా ఉన్నదనిన్నీ, పైనాలో చాంకైషేకు ప్రభుత్వానికిపట్టిన గతియే దీనికిన్నీ పట్టగలదనిన్నీ, నిందించడం చాలా మందికి పరిపాటిఅయింది. కాని కాంగ్రెసు సంస్థ అటువంటిస్థితిలో లేదు. గాంధిమహాత్ముని మహోపదేశములు కాంగ్రెసు వాదులయందు జీర్ణించిఉన్నాయి. కాంగ్రెసులో చేరఉన్నది.

ఈసమయంలో, యీ ఎన్నికల తరుణంలో మనము కాంగ్రెసులో చేరక యితర పార్టీలలో చేరినట్లయితే అది మనకు ఆత్మవినాశకరమగును. భారతదేశ విభజన చాలా అవివేకమైన పని. దీనివల్ల భారతదేశంలోని 4½ కోట్ల మహమ్మదీయుల స్థితి చాలా దుర్బలమైనది. కనుక మనము భారతదేశపౌరులమనే భక్తిభావంతో స్వదేశభక్తితో ఉండాలి ఈదేశమునకు విమోచనమును కల్పించిన గాంధిమహాత్మునియందు భక్తి కృతజ్ఞతలు గలవారమై మనము కాంగ్రెసులో చేరవలెనని కోరుచున్నాను. కాంగ్రెసు సంస్థను నిర్మించుటకు మహమ్మదీయులు తోడ్పడి దానిని వృద్ధిలోకి తెచ్చిరి మన శేమూభివృద్ధికోసిన మన ఆప్తమిత్రుడు నెహ్రూ కనుక, మనము హిందూ మహాసభలో చేరడంగాని, తదితర పార్టీలో చేరడంగాని మనకు క్షేమకరంకాదు తగదు. నేను కాంగ్రెసులో చాలాకాలం పనిచేసినవాడను, కృష్ణలా నీగారు యిప్పుడేర్పరిచే కొత్త పార్టీ మూలంగా దేశంలోని ప్రజాప్రతికూలశక్తులకు తోడ్పడినట్లగును. ఈ ప్రతీపశక్తులకు చేయూతయొసగినట్లుగాను రఫీ అహమ్మదు కిద్వాయిగారు పండిత నెహ్రూగారి పక్షమునకేచేరి దేశంలోని మహమ్మదీయులకు మార్గదర్శకులు కావలెనని కోరుచున్నాను హిందూమహాసభ రాబోయే ఎన్నికలలో కాంగ్రెసుతో ఢీకొని గెల్వజాలదు. గాంధిమహాత్ముని చంపుటకు ఒకరు రాగా దేశాన్ని పురిగొల్పినటి హిందూ మహాసభ తన పాప పరిహారార్థం ప్రాయశ్చిత్తంచేసికోవాలి కాంగ్రెసు కమిటీలన్నియు మహమ్మదీయులతో ఎక్కువ సన్నిహితి సంపర్కమునుకలుగజేసికోవలసియున్నది. రాజకీయ రంగంలో మహమ్మదీయులనుకూడా పనుకబడిన జాతులవారితో చేర్చడం యుక్తంగా ఉంటుంది. ఎన్నికల సమయంలో కాంగ్రెసు అభ్యర్థులను ప్రతిష్ఠించునప్పుడు నూటికి ఒక నిర్మితమైన సంతుప్రకారం మహమ్మదీయ అభ్యర్థులను నెలకొల్పవలెనని కాంగ్రెసు కమిటీలకు కాంగ్రెసు అధిష్ఠానవర్గము ఉత్తరువు చేయవలెను.

ఫ్రెంచి ఇండియా ఎన్నికల్లో దౌర్జన్యం

గూబర్ట్ గెలుపు

పారిస్, జూన్ 17: ఫ్రెంచి ఇండియా నుంచి స్వతంత్రపక్షీయుడు లాంబర్ట్ పరవశే గారిస్థానే పోషలిస్టుపార్టి అభ్యర్థి ఎడ్వర్డ్ గూబర్ట్ ఫ్రెంచి కాసనసభకు సభ్యుడుగా ఎన్నికఅయినట్లు ఈవేళ ప్రకటించబడింది ఫ్రెంచివలసలను ఫ్రెంచివారిక్రింద వుంచాలన్న మతంలో వాడు గూబర్ట్.

ఈ ఎన్నికల్లో జరిగిన అక్రమాలు ఇన్నీ అన్నీ కావనీ, పోలింగు అధికారుల కళ్ల ఎదుటే గూబర్ట్ పక్షంవారు తమ అభ్యర్థి కార్డులు వోటర్ల చేతుల్లో దోపి బలవంతంగా వారిచేత గూబర్ట్‌కు వోట్లు వేయించారనీ, అనేకమంది చెబుతున్నారు స్వతంత్ర పక్షీయుడికి వోటువేయటం అంటే ప్రాణానికి తెగించటమే అనే భీతాహం ప్రజల్లో ప్రబలిపోయింది గూబర్టుకు వ్యతిరేకంగా వోటువేసే వారి పనిపట్టేచటానికి పోలింగు బూత్‌లవద్ద గూండాలను పెట్టారు ఫ్రెంచి ఇండియా పోలీసులూ గూబర్టు పక్షంవారూ కొత్త కుప్పం పోలిమేరలో కాపువేసి ఇండియా నుంచి వచ్చేపోయే కార్లమీద రాళ్లు రువ్వారు ఇండియా భూభాగంలోకి ఫ్రెంచి ఇండియా పోలీసులు తుపాకులు కూడా కాల్చినట్లు వార్త వచ్చింది

నేటి సాయంకాలం బెంగుళూరులో జరిగిన బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ రామానందమిశ్రా కాగోరు సత్యాగ్రహోద్యమాన్ని బలపరిచారు.

హైదరాబాద్ జిల్లాలో కమ్యూనిస్టు పీడ

తొలగిపోయిందని అధికారుల అభిప్రాయం

హైదరాబాద్, జూన్ 17 హైదరాబాద్ జిల్లాలో కమ్యూనిస్టుల పీడ పూర్తిగా తొలగిపోయిందని అధికార వర్గాలవద్దనా తెలుస్తున్నది నల్గొండ, వరంగల్లు జిల్లాలలో కమ్యూనిస్టులను నిరోధించే పోలీసు, మిలిటరీవర్గాలు తీవ్రతరం చేసిన పర్యవసానంగా, కమ్యూనిస్టు దుండగాలు తమ రంగాన్ని హైదరాబాదుజిల్లాకు మార్చివుండటం పాత్రికులకు విదితమే సదంబరు 1950 నాటినుంచీ నేటివరకు ఈ జిల్లాలో కమ్యూనిస్టుల దుండగాలు ఒక్కటికూడా జరుగలేదు.

రెవెన్యూ ఉద్యోగులతో సహా అందరు ప్రభుత్వాధికారులకు సాయుధరక్షణ సౌకర్యాలు మాత్రం ఏర్పాటు చేసివున్నారు.

సమ్మెకు యస్. యస్. రైల్వే ఉద్యోగుల అనుకూల్యం

హైదరాబాదు, జూన్ 17 నిజాంస్టేట్ రైల్వే ఉద్యోగుల యూనియన్ వారు అత్యధిక మెజారిటితో సమ్మె కనుకూలంగా తీర్మానించారు.

ఆ రైల్వేపనివారి ఫెడరేషన్ ఆదేశానుసారంగా జరిగిన వోటింగులో యూనియన్ సభ్యులు 9486 మంది సమ్మెకు అనుకూలంగా వోటుచేశారు. 67 మందిమాత్రం ప్రతికూలంగా వోటుచేశారు యూనియన్ సభ్యులేకాక అందులో సభ్యులుకానివారు కూడా చాలామంది ఈ వోటింగులో పాల్గొన్నారు. వారిలో 525 మంది అనుకూలంగాను, పదిమందిమాత్రం ప్రతికూలంగాను వోటుచేశారు.

వోటింగు సికిందరాబాదులోని యూనియన్ ఆఫీసువద్దను జరిగింది వోట్లు లెక్కింపు సమయంలో యూనియన్ ఉపాధ్యక్షుడైన యస్ రాఘవేంద్రరావుగారు, కార్యదర్శి బి మల్లికార్జునరావుగారు, ఇంకా కొందరు ఉద్యోగస్థులూ సమక్షంలో ఉండిచూచారు

యూనియన్ శాఖలు 8 శాఖలపైకి 4 శాఖలనుంచి ఇంకా బాలెట్ పెట్టెలు రానే లేదు. అయినా, వచ్చిన శాఖలుగల శాఖల వోటింగులోనూ 10011 మంది సమ్మెకనుకూలంగానూ, 78 మందిమాత్రం ప్రతికూలంగానూ వోటుచేశారు.

మదరాసు ధరలు

మదరాసు జూన్ 18.

బంగారం-పెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు మనకను 1 కి ఎడ్వర్డుబొమ్మపేల్చుటాన్నులోపల రు 80 8 0
పెట్టా బంగారు తులం 118 0 0 మూస బంగారు 116 0 0 నీరుపెండి తులం 100 కి (రెడి) 207 8 0 పెండి తులం 1 కి 2 2 0

వేరుశనగ (531 పా 1-కి ఎక్సుపోర్టు గిడ్డంగుల మెషీన్ - పేల్చుటాన్నులో సహా) కొనడి

కారమండల్	రు 225 226
కడిరి	రు 232 233

వేరుశనగనూనె ఎక్సుపెల్లర్ నిలో 3%
జామనల్ (500 పా) రు 450-0 0
పెంకాయి నూనె (37½ పౌనుల గల డబ్బా) ఒకటికి
క్వింటాల్ రు 40 8 9
కారికల్ రు 40-4 9

ఆముదం

500 పౌనుల గల తూచిన ఒకటికి
"తిరువత్తూర్" రు 535 0 0

సందడార

పాకి ("కలియు") రు 102-0-2

ఢిల్లీ మార్కెట్ ధరలు

బన్సీధర్ పరీయా మల్, సుగంధద్రవ్యముల కమిషన్ ఏజెంట్లు, గడ్డోడియా మార్కెట్టు, ఢిల్లీ

ఢిల్లీ జూన్ 16. 84½ పౌనుల మణుగు 1 కి రకము మిరియాలు 550-0 0, లవంగాలు 265 270 దాసిన చెక్క 120-125 శాంతి 172- ఏలకులు మలోరి 195 కక్కడ్ (శేరు 1-4) రు 28 34 కక్కడ్ పెనాంగ్ (మణుగు 1-8) 98-0-0, ఏలకాయ 93,94 మంగళూరు 118-0-0 హల్దా 87 88 పసుపు-నంద్రి 43-0-0, ఈరోడ్ 42 45 నిజామాబాద్ 38 40. దుగ్గిరాల 41-0-0, గుంటూరు 32, 35 కడోరి 75-0-0 కొబ్బరి-తిప్పతూరు 96 102 పగ్గుబియ్యం 43, 44 మెరకబియ్యం 90 100 కెల్లాకర్ర 60, 85 ధనియాలు విత్తనం. 100-102 పెద్దవి అజ్వాన్ 85-90 మార్వా 38-40 కర్పూరం 45, 50 పోస్ 55 62 మెంతులు 28-30, మామిడివరుగు 35 60 పెహలీ పూర్ మార్కు 38 0-0 బాదం 150 కిస్మిస్ 115-0-0 తిప్పదన్ 170-0-0

బి వి. సుబ్బారావు యమ్ ఏ, బి ఓ యల్ సాహిత్యరత్న"చే వ్రాయబడిన ఈ క్రింది హిందీ పుస్తకాలు ముద్రింపబడి విక్రయమునకు సిద్ధముగా నున్నవి ప్రచారకులకు పుస్తకవిక్రేతలకు, మా ఏజెంట్లకు మంచి కమిషను ఇవ్వబడును అన్నివివరములకు నేడే వ్రాయండి.

(1) మధ్యమా. మొదటిప్రశ్న పత్రము రు 1-0-0
(2) రాష్ట్రభాష గద్యపొరళ మొదటిభాగము రు 0-13-0
(3) నికందర్ ప్రశ్నోత్తరి రు 1-0 0
(4) పూలోంకా గుచ్ఛా ఎన్ అధ్యయన్ 0-8-0
(5) రాష్ట్రభాషా రెండవ ప్రశ్నపత్రము (వాక్యానియాం హైదరాబాదీ,నిబంధ వ్యాకరణ పత్రరచన) రు 1-4 0
(6) ప్రవేశ విశారద. వ్యాకరణకి ప్రశ్నోత్తరి రు 1 0-0

దొరకుచోటు:

బి వి సుబ్బారావు, హిందీప్రచారకులు, పాత బాంకీ రోడ్డు, కొత్తపేట, గుంటూరు.

కావలెను

పేరొందిన ఒక పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ, కలకత్తాకు, యింగ్లీషు తెలిసి యుండి కష్టపడి పనిచేయగల ఇరువైఏళ్లకు కావలెను కోటా సిస్టంమీద మంచి పారితోషిక మివ్వబడును. దరఖాస్తులు పోస్టుద్వారా జనాబ్ ఎస్. సుల్తాన్ మహమ్మద్, కొత్తవారి స్ట్రీట్, కంబం, కర్నూలు తాలూకా. అడ్రసుకు పంపండి.

For and on behalf of
The Dhakeswari Motors Ltd,
(సం) ఎస్. సుల్తాన్ మహమ్మద్,
ప్రొవిన్షియల్ అర్గనైజరు.

తెనాలి కాలేజి, తెనాలి.

దిగువ తెల్పిన ఉద్యోగములకు తగిన అర్హతలు కల అభ్యర్థులు కావలెను

1. ప్రిన్సిపాల్ రు 300-25-450 మీద
2 లెక్చరర్లు రు. 150-10-250 మీద లెక్చరర్లు (ఏ) ఇంగ్లీషు, (బి) తెలుగు, (సి) మాథమెటిక్సు, (డి) హిస్టరీ, (ఇ) కామర్సులకు కావలెను

ఒక ట్యూటరు, ఫీజికల్ డైరెక్టరు, లైబ్రేరియను ఉద్యోగులకు కూడ ఖాళీలు ఉన్నవి

ఉద్యోగుల జీతములు విశ్వవిద్యాలయపు స్కేల్సుకు, కరెక్టన్సుకు లోబడియుండును అర్హతలను బట్టి హెచ్చు జీతమున ఆరంభించవచ్చును

దరఖాస్తులు దిగువ సంతకము దారుకు 1951 జూన్ 26-వ తేదీన గాని ఆలోపున గాని చేరవలెను. వాటి కాపీలు వాల్తేరులోని ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు గారికి పంపవలెను

దరఖాస్తుదారులు అవసరమగునో, తమ స్వంత కర్చులమీద స్వయముగ వచ్చి మాట్లాడుటకు సిద్ధమైయుండవలెను.

దరఖాస్తులు దిగువ తెల్పినవారి చేర పంపవలెను.

పి వి సుబ్బారావు, బి ఏ, బి యల్,
జాయింటు సెక్రటరీ, తెనాలి కాలేజి
అడ్ హాక్ కమిటీ. తెనాలి.

తెనాలి కాలేజి, తెనాలి.

తెనాలిలో కాలేజి 1951 జూలై 2వ తేదీన తెరువబడును.

విద్యార్థులవద్దనుండి దరఖాస్తులు తెనాలి కాలేజి అడ్‌హాక్ కమిటీ జాయింటు సెక్రటరీకి 1951 జూన్ 26 వ తేదీనగాని ఆలోపున గాని చేరవలెను

ఇంటర్ మీడియెటు తరగతికి దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టసు కోరువారు తమ అడ్రసు వ్రాసి, చీటీ అంటించిన కవరు దిగువ సంతకముదారు వద్దనుంచి పొందవచ్చును.

ఈ కాలేజి దిగువ సబ్జక్టులలో ఇంటర్ శిక్షను ఇవ్వగలదు.

పార్టు I ఇంగ్లీషు
పార్టు II: తెలుగు
పార్టు III: (1) ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, అడ్వాన్సుడు తెలుగు
(2) ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, సివిక్సు, ఇండియన్ అడ్మినిస్ట్రేషను
(3) మాథమెటిక్సు, ఎకనమిక్సు, బ్యాంకింగు, అక్కౌంటెన్సీ, జనరల్ కమర్షియల్ నాలెడ్జి.
(4) ఎకనమిక్ జాగ్రఫీ, ఎకనమిక్ హిస్టరీ, ఎకనమిక్సు, అక్కౌంటెన్సీ, జనరల్ కమర్షియల్ నాలెడ్జి.

పి. వి సుబ్బారావు, బి.ఎ, బి ఎల్.,
జాయింటు సెక్రటరీ,
తెనాలి కాలేజి అడ్‌హాక్ కమిటీ,
16-6-51. తెనాలి

కొలంబియా రికార్డులు

ఈ నెల విడుదలైనవి!

P. శేషగిరిరావుగారు
మధురంగా పాడిన భావగీతాలు

O E 6882 { ఏమో! ఒంటిగా
రచన. "విజయ"

ఎన్ అడివి రాజుగారి హాస్యపు రికార్డు.

O E 6880 { గ్రామఫోన్ పెట్టె
సిటి సినిమా

సరస్వతి స్టోర్సు, మద్రాసు-1.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

మద్రాసు

హెడ్డాఫీసులోను, మద్రాసు రాష్ట్రములో బ్యాంక్ బ్రాంచీలలోను యిపుడు సీజన్ డిపాజిట్లు మూడ